ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా, నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు


SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 191 సోమవారం 29 - 06 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-


Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 191 Monday 29 - 06 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-


## ముందు మీ చరిత్రేంటో చూసుకోండి...

అఖిలేశ్ యాదవ్ కు సీఎం యోగి ఆదిత్యనాథ్ కౌంటర్


2లో

- అయోధ్యను అద్వితీయ పవిత్ర నగరంగా తీర్చిదిద్దుతామన్న అఖిలేశ్ యాదవ్
- తీవ్రంగా స్పందించిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- రామభక్తులపై కాల్పులు జరిపిన చరిత్ర మీదేనంటూ గత ఎస్పీ ప్రభుత్వంపై విమర్శలు
- శ్మశానాల గోడలకు బదులు ఆలయాలకు నిధులు కేటాయిస్తున్నామని వ్యాఖ్య
- అయోధ్యతో పాటు మధుర, శ్రీకృష్ణ జన్మభూమిపైనా మాట్లాడాలని సవాల్

## రూ.13 వేల కోట్లతో వ్యాక్యూమ్ రోడ్ల నిర్మాణం..
## నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన!

పేదల ఇళ్లకు రూ.5 లక్షల సాయం.. ప్రతి గ్రామంలో 30-40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.

- నల్గొండ జిల్లా కనగల్ వేదికగా వ్యాక్యూమ్ రోడ్ల పైలట్ ప్రాజెక్ట్ ప్లాన్‌ను ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి.
- పదవులు అనుభవించి రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని సీఎం ధ్వజం.
- పేదల ఇళ్లకు రూ.5 లక్షల సాయం.. ప్రతి గ్రామంలో 30 నుంచి 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడి.
- నల్గొండ కార్పొరేషన్‌లో రూ.83 కోట్లతో తొలిదశ తాగునీటి శుద్దీకరణ ప్రాజెక్టు పనులకు భూమిపూజ.


2లో

**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 29 :**
: తెలంగాణ రాష్ట్రంలో రహదారుల నిర్వ హణకు మంచి రోజులు రానున్నాయి. సుమారు రూ.13 వేల కోట్లతో ఆర్‌డబీ చేపట్ట నున్న హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేడు శ్రీకారం చుట్ట నున్నారు. నల్గొండ జిల్లా కనగల్ వేదికగా హ్యామ్ రోడ్ల పైలాన్‌ను సీఎం ఆవి ష్కరించ నున్నారు. అనంతరం జిల్లా లోని పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎన్ జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసే బహి రంగ సభలో ఆయన పాల్గొంటారు. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారు : సీఎం**

కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వ తంగా బహిష్కరించారని సీఎం తెలి పారు. - మిగతా 2 లో

## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి: కవిత


2లో

- 'ఇడుపు కాయితం' టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు
- తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని ఆవేదన

**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 29 :**
టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఇడుపు కాయితం' అనే సినిమా టైటిల్‌పై జరుగు తున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఆ పదానికి అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అడగాలని వ్యంగ్యాస్త్రాలు సంధి ంచారు. ఉప్పల్‌లో తన పార్టీ జెండాను ఆవి ష్కరించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. - మిగతా 2 లో

## శ్రీవారి సేవలో అనంత్ అంబానీ.. టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం



- తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని - ంందర్శించుకున్న అనంత్ అంబానీ
- టీటీడీకి రూ.27.5 కోట్లతో 25 ఎలక్ట్రిక్ బస్సులు విరాళంగా ప్రకటన
- బస్సుల నిర్వహణ, డ్రైవర్ల జీతాలు కూడా తామే భరిస్తామని వెల్లడి

**వార్త సంధ్య న్యూస్, ఢిల్లీ, జూన్ 29 :**
ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ నేడు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీకి భారీ విరాళం ప్రకటించారు. తిరుమల ఘాట్ రోడ్లలో పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా రూ.27.5 కోట్ల వ్యయంతో 25 ఎలక్ట్రిక్ బస్సులను విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇవాళ తెల్లవారుజామున ఆలయానికి - మిగతా 2 లో

## కువైట్, బహ్రెయిన్‌లపై విరుచుకుపడిన ఇరాన్.. ట్రంప్ హెచ్చరికతో యుద్ధ మేఘాలు!



- అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- కువైట్, బహ్రెయిన్ లక్ష్యంగా డ్రోన్ల ప్రయోగం
- ఇరాన్ ఉనికిని తుడిచేస్తామన్న డొనాల్డ్ ట్రంప్
- ప్రాంతీయ శాంతి ఒప్పందానికి తీవ్ర విఘాతం

**వార్త సంధ్య న్యూస్, ఢిల్లీ, జూన్ 29 :**
పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మరింత తీవ్రరూపం దాల్చాయి. తమ భూభాగంపై అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) సంచలన చర్యకు పూనుకుంది. కువైట్, బహ్రెయిన్ దేశాలలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బలగాలు ఆదివారం క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. ఈ ఆకస్మిక పరిణామంతో ఆ ప్రాంతంలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా పక్కకుపోయి, ఉభయ దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధం మొదలయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. - మిగతా 2 లో

## ప్రభుత్వ బడుల్లో స్మార్ట్ కిచెన్లు

**- జగన్ ఆరోపణలపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు**



- స్మార్ట్ కిచెన్లపై రాజకీయ విమర్శలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- వేతనాలపై ఆరోపణలు నిరాధారమన్న మంత్రి లోకేశ్
- రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్ల విస్తరణతో వేలాది మందికి ఉపాధి

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 29 :**
: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రత, నాణ్యత, రుచితో కూడిన మధ్యాహ్న భోజనం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్లపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖం డించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కూడా రాజకీయ కోణంలో విమర్శించడం తగదని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా పేద విద్యార్థులకు - మిగతా 2 లో

## సంతానం భారం కాదు, సంపద
## - పిల్లల పెంపకంలో తండ్రి బాధ్యత తీసుకోవాలి

- రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా పల్స్ పోలియో కార్యక్రమం
- చిన్నారులకు పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- పరిస్థితులు మారాయి - ఇప్పుడు సంతానం భారం కాదు సంపదన్న సీఎం
- అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు
- ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు



2లో

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 29 :**
: జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ఉత్సా హంగా సాగింది. రైల్వేస్టేషన్లు, బస్టా ండ్లు, విమానాశ్రయాలు, మార్కెట్లు వంటి రద్దీ ప్రదేశాల్లో పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు , అధికారులు పాల్గొని చిన్నారు లకు పోలియో చుక్కలు వేశారు. ఈ క్రమం లోనే తన క్యాంప్ కార్యాలయంలో పిల్లలకు సీఎం చంద్రబాబు పోలియో చుక్కలు వేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కు టుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఆప్యా యంగా మాట్లాడారు.

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సీఎం చంద్రబాబు**

పిల్లలను ఎత్తుకుని చంద్రబాబు కొంత సేపు ఆడించారు. - మిగతా 2 లో



## పేద పిల్లలకు మంచి భోజనం పెడుతుంటే ఏడుపా?..

**ఇలా అయితే ఎలా జగన్ గారు?: మంత్రి లోకేశ్**

- స్మార్ట్ కిచెన్లపై జగన్ ఆరోపణలను ఖండించిన మంత్రి లోకేశ్
- ఉన్నవారి ఉపాధికి ధోకా లేకుండానే అదనపు ఉద్యోగాలు కల్పిస్తున్నామని వెల్లడి
- కుక్-కమ్-హెల్పర్ల వేతన బకాయిల ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టీకరణ
- పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యమని వివరణ
- పేదల సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని విమర్శ

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 29 :**
ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్ల వ్యవహారంపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఎవరి ఉపాధి పోదని, పైగా కొత్త ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు రుచి, శుచితో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ఉపాధి కల్పనపై మాట్లాడుతూ.. "వైఎస్సార్ కడప జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఐదు స్మార్ట్ కిచెన్లు ప్రారంభించాం. వాటి పరిధిలోని 233 మంది కుక్-కమ్-హెల్పర్లు యథావిధిగా తమ విధుల్లో కొన సాగుతున్నారు. త్వరలో జిల్లాలో ఏర్పాటు చేయబోయే మరో 33 స్మార్ట్ కిచెన్ల వల్ల కూడా ఏ ఒక్కరి ఉపాధికీ నష్టం వాటిల్లదు. పైగా, ఈ కిచెన్ల నిర్వహణ ద్వారా స్వయంశక్తి సంఘాల మహిళలకు అదనంగా - మిగతా 2 లో

## 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'..
## మోదీకి అత్యున్నత పురస్కారం ప్రదానం చేసిన సీషెల్స్

- ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం
- 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' అవార్డుతో సత్కారం
- పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి గుర్తింపుగా ఈ గౌరవం
- సెషెల్స్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' గస్తీ నౌక, వాహనాలు అందజేత
- మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ప్రధాని



**వార్త సంధ్య న్యూస్, ఢిల్లీ, జూన్ 29 :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది. - మిగతా 2 లో

## అమరావతిపై వైసీపీ కక్షగట్టింది: మంత్రి నాదెండ్ల మనోహర్



- అమరావతిపై వైసీపీ కక్షగట్టిందన్న మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులపైకి దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి పాల్పడ్డారని ఆరోపణ
- అమరావతిలో పనులు వేగవంతం కావడంతో ఓర్వలేకపోతున్నారన్న నాదెండ్ల
- రాజధానిలో అలజడి సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని ఆరోపణ

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 29 :**
రాష్ట్ర రాజధాని అమరావతిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి వ్యవహరిస్తోందని, అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దాడులకు తెగబడుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం రాజధాని ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా ఉందని, రైతులపైకి దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి దిగడం వారి కుట్రపూరిత వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. - మిగతా 2 లో

vaartha sandhya
వార్త సంధ్య
RNI TGTEL/25/A5065



# సంపాదకీయం

## పతనమవుతున్న డాలర్ వైభవం

అమెరికాపై ప్రపంచ దేశాలు క్రమేణా విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. సుంకాలు, ఆంక్షలతో సకల దేశాలను బెదిరించడం మొదలుపెట్టిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లి అనవ్యా ఉపద్రవాలను కొనితెచ్చుకుంటున్నాడు. స్వదేశంలోనూ, విశాల ప్రపంచంలోనూ పరిహాసాల పాలవుతున్నాడు. ఆయన విధానాలు అమెరికా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి. సైనిక సామర్థ్యాలకు తోడుగా దౌత్యనీతి, రాజకీయ విధానాలు యుద్ధ జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తాయి. రాజకీయ వర్తవిధానాలను కాకుండా అంతర్జాతీయ విపణిని దృష్టిలో పెట్టుకుని ట్రంప్ చేస్తున్న ప్రకటనలు న్యూయార్క్ షేర్ బజారుకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగిస్తున్నాయి. భారీగా వాటిల్లుతున్న దీర్ఘకాలిక నష్టాన్ని నివారించలేకపోతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా పెత్తనానికి సంకేతం డాలర్. ఈ కరెన్సీ ప్రాభవ ప్రాబల్యాలు చమురు క్రయవిక్రయాలపై ఆధారపడి ఉన్నాయనడం సత్యదూరం కాదు. 1973లో అరబ్బు--ఇజ్రాయెల్ యుద్ధం అనంతరం చమురు ధరలు మిన్నంటాయి. నాటి అమెరికా విదేశాంగ మంత్రి మరుసటి సంవత్సరం హెన్రీ కిసింజర్ చొరవతో 1974లో సౌదీ అరేబియా --అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం అంతర్జాతీయంగా చమురు విక్రయాలన్నీ అమెరికన్ డాలర్లలో నిర్వహించాలి. అప్పటి నుంచీ ప్రపంచవ్యాప్త వాణిజ్య లావాదేవీలలో డాలర్ ప్రాముఖ్యం ప్రభవ ప్రాధాన్యం నుంచి వైశ్విక అంతర్జాతీయ మారకంగా పరిణమించింది. చివరకు తెలుగునాట గ్రామీణ బ్యాంకుల నుంచి విదేశాలలో అంతర్జాతీయ బ్యాంకుల దాకా స్విఫ్ట్ కోడ్ విధానం, ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలు సమస్తం అమెరికా కనుసైగల్లో జరుగుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యంలో చమురు సింహభాగం ఆక్రమించడం, అది అమెరికన్ కరెన్సీతో అనుసంధానమై ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అన్నీ కూడా న్యూయార్క్‌లోని అమెరికా కేంద్ర బ్యాంకు (ఫెడరల్ రిజర్వ్)లో తమ తమ దేశాల బంగారం నిల్వలను భద్రపరచుకున్నాయి. అంతర్జాతీయ లావాదేవీలలో సత్వర చెల్లింపులకు తోడుగా తమ కరెన్సీలో ఒడుదుడుకులు తలెత్తిన సందర్భాలలో ఈ బంగారం నిల్వలను ఆయా దేశాలు వాడుకుంటాయి. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలపై అమెరికా రాజకీయ మేఘాలు కమ్ముకుంటున్నాయి. చమురు దేశాల సంపాదనతో బలోపేతమైన అమెరికా డాలర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తిరుగులేని పెత్తనం చలాయిస్తోంది. చమురు ఉత్పత్తిలో అగ్రగాములు అయిన ఇరాక్, రష్యాలు తమ సంపదను అమెరికా కేంద్ర బ్యాంకులో భద్రపరచుకోగా అమెరికా ఆ ఆస్తులను కబళించడంతో ప్రపంచం విస్తుపోయింది. ట్రంప్ రెండో దాకడతో ప్రపంచ ఆర్థిక, రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఈ దృష్ట్యా డాలర్‌పై విశ్వాసంతో ముందుకెళితే మున్ముందు పెనుముప్పు వాటిల్లవచ్చని గ్రహించిన అనేక దేశాలు తమ బంగారం నిల్వలను అమెరికా కేంద్ర బ్యాంకు నుంచి ఉపసంహరించుకుంటున్నాయి. భారత్ గత ఆర్థిక సంవత్సరంలో 100 టన్నుల బంగారాన్ని వెనక్కు తీసుకున్నది. ఇరాన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న ఫ్రాన్స్, జర్మనీ, చైనా సైతం అమెరికా నుంచి తమ బంగారం నిల్వలను వెనక్కి తీసుకుంటున్నాయి. బంగారాన్ని స్వదేశాలకు తీసుకువెళ్లడంతో పాటు ప్రత్యామ్నాయ మారకంపై కొన్ని దేశాలు దృష్టి సారించాయి. ఈ విషయంలో చైనా చురుగ్గా ఉన్నది. ఇరాన్‌తో పాటు వెనెజువెలా అమెరికా డాలర్లలో కాకుండా చైనా కరెన్సీ యువాన్‌లో తమ చమురు వాణిజ్యాన్ని నిర్వహిస్తోంది. ఈ విధంగా చేసే చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునేదేశం చైనా. రష్యా సైతం అదే బాటను అనుసరిస్తూ డాలర్ పెత్తనానికి ఎదురు తిరుగుతోంది. ఈ రెండు దేశాలే కాకుండా కొన్ని ఇతర దేశాలు సైతం డాలర్ యేతర కరెన్సీలలో అంతర్జాతీయ చెల్లింపులకు ఆసక్తి చూపుతున్నాయి. భారత్ సహా బ్రిక్ దేశాలు సి.బి.పి.ఎస్.తో పాటు ఎస్.పి.ఎఫ్.ఎస్ విధానంలో అంతర్జాతీయ చెల్లింపులకు శ్రీకారం చుట్టాయి. అమెరికన్ డాలర్‌లో కాకుండా ఇతర కరెన్సీలలో విదేశీ చెల్లింపులు చేసే దేశాలను అదనపు సుంకాలతో దండిస్తామని అమెరికా అధ్యక్షుడు పలుమార్లు హెచ్చరించడం ఇక్కడ గమనార్హం. ఈ పరిస్థితుల్లో అమెరికా కేంద్ర బ్యాంకులో తమ బంగారం నిల్వలను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ప్రస్తుత హోర్ముజ్ జలసంధి దిగ్బంధంలో చైనా కరెన్సీలో తమకు చెల్లింపులు జరిపిన వారి నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌తో అనాలోచితంగా ఆరంభించిన యుద్ధంతో అమెరికా నష్టపోతుండగా రష్యా, చైనాలు మౌనంగా ఉంటూ గరిష్ఠ ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నాయి. పరస్పర పొంతన లేకుండా ట్రంప్ చేస్తున్న ప్రకటనలతో ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠ పలుచన అవడమే కాకుండా అమెరికా ఆర్థిక వ్యవస్థ సైతం కుదేలు అవుతోంది.

## ముందు మీ చరిత్రేంటో చూసుకోండి...
## అఖిలేశ్ యాదవ్ కు సీఎం యోగి ఆదిత్యనాథ్ కౌంటర్

మొదటిపేజీ తరువాయి - సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ అయోధ్యపై చేసిన వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రామభక్తులపై కాల్పులు జరిపిన చరిత్ర ఉన్న ఎస్పీ, అయోధ్యను పవిత్ర నగరంగా ఎలా తీర్చిదిద్దుతుందని ఆయన ప్రశ్నించారు. హిందూ మత సంప్రదాయాలను వ్యతిరేకించడమే ఎస్పీ నైజమని, ఆ పార్టీకి ఆలయ నగరి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని యోగి ఆరోపించారు. అయోధ్య విరాళాల్లో అవినీతిపై స్పందిస్తూ, తాము అధికారంలోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు అసలైన ఆధ్యాత్మికతను అనుభవించేలా అయోధ్యను అద్వితీయమైన, సాటిలేని పవిత్ర నగరంగా అభివృద్ధి చేస్తామని అఖిలేశ్ యాదవ్ శనివారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, హత్రాస్‌లో రూ.548 కోట్ల విలువైన 143 అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం యోగి మాట్లాడుతూ అఖిలేశ్ పై విమర్శలు గుప్పించారు. "నిన్న అఖిలేశ్ యాదవ్ ప్రకటన చూసి ఆశ్చర్యపోయాను. ఆయన ప్రభుత్వం వస్తే అయోధ్యను పవిత్ర నగరంగా చేస్తారట. మీరు ఏం పవిత్ర నగరం కడతారు? ముందు మీ చరిత్ర చూసుకోండి. రామభక్తులపై కాల్పులు జరిపించింది మీరే కదా?" అని యోగి నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, రామభక్తుల కృషి ఫలితంగా అయోధ్య నేడు తన పూర్వ వైభవాన్ని సంతరించుకుని 'త్రేతాయుగాన్ని' గుర్తుచేస్తోందని యోగి అన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఇప్పుడు మీకు కూడా ఆశ కలుగుతోందని ఎద్దేవా చేశారు. గతంలో ఎస్పీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్లు, జైళ్లలో కృష్ణాష్టమి వేడుకలను నిలిపివేసిందని, కన్వర్ యాత్రపై ఆంక్షలు విధించిందని యోగి ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారాయని యోగి తెలిపారు. "ఈ రోజు హత్రాస్‌లో 22కు పైగా ఆలయాలను సుందరీకరించామని మా ప్రతినిధులు చెబుతున్నారు. ఇది ఎస్పీ హయాంలో సాధ్యమయ్యేదా? అప్పుడు ఈ డబ్బు శ్మశాన వాటికల గోడల నిర్మాణానికి వెళ్లేది. మేము ఆ డబ్బును ఆలయాల అభివృద్ధి వైపు మళ్లించాం" అని ఆయన స్పష్టం చేశారు. అయోధ్యలో మార్పులను స్వయంగా చూసి తెలుసుకోవాలని, ఒక్కసారైనా రామ్‌లల్లాను దర్శించుకోవాలని ప్రతిపక్ష నేతలకు ఆయన సూచించారు. కేవలం అయోధ్యే కాకుండా, మధుర, బృందావనంపైనా అఖిలేశ్ తన వైఖరి స్పష్టం చేయాలని యోగి సవాల్ విసిరారు. "మీకు నిజంగా ఆధ్యాత్మికతపై నమ్మకం ఉంటే, మధుర, బృందావనం, శ్రీకృష్ణ జన్మభూమి గురించి బహిరంగంగా మాట్లాడండి. శ్రీకృష్ణుడి జన్మస్థలాన్ని కూడా గౌరవించాలి" అని అన్నారు. ముల్లాల, మౌల్వీల ముందు మోకరిల్లడం తప్ప సమాజ్‌వాదీ పార్టీకి మరో అభివృద్ధి ఎజెండా లేదని, అభివృద్ధిపై దుమ్ము చల్లే ప్రయత్నం చేయవద్దని యోగి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయోధ్య, మధుర, కాశీ వంటి పుణ్యక్షేత్రాలలో యాత్రికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన వివరించారు.

## 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'..
## మోదీకి అత్యున్నత పురస్కారం ప్రదానం చేసిన సీషెల్స్



మొదటిపేజీ తరువాయి - ప్రస్తుతం ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ఉన్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యటనలో భాగంగా ఆయన సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో సమావేశమయ్యారు. అంతకుముందు, ప్రధానికి స్టేట్ హౌస్‌లో గౌరవ వందనం లభించింది. ఈ సందర్భంగా, 'మేడ్ ఇన్ ఇండియా' ఫాస్ట్ ప్యాట్రోల్ వెసెల్ పీఎస్ లెస్ప్వార్‌తో పాటు ఆరు అంబులెన్స్‌లు, 10 యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను సీషెల్స్‌కు ప్రధాని మోదీ అందజేశారు. ఈ సహాయం సీషెల్స్ సముద్ర నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. అనంతరం ఇరు దేశాల నేతలు కలిసి సీషెల్స్ నేషనల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన 'కోకో డి మెర్' మొక్కను నాటారు. కాగా, ప్రధాని మోదీకి అంతర్జాతీయ పురస్కారాలు రావడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో ఆహార భద్రతకు చేసిన సేవలకు గాను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ అత్యున్నత పురస్కారం 'అగ్రికోలా మెడల్' అందుకున్నారు. గతంలో 2018లో సియోల్ శాంతి బహుమతి, ఐక్యరాజ్యసమితి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డులు కూడా ఆయనను వరించాయి.

## రూ.13 వేల కోట్లతో వ్యాక్యూమ్ రోడ్ల నిర్మాణం.. నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన!



మొదటిపేజీ తరువాయి - ఎంతోమంది త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధిస్తే పదవులు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించిందని విమర్శించారు. పదేళ్లు పదవులు అనుభవించి రాష్ట్రాన్ని దోచుకున్నందుకు ప్రజలు బహిష్కరించారని, కేసీఆర్ కుటుంబానికి మళ్లీ పదవులు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు.

తెలంగాణ సాధిస్తే ఆ త్యాగాన్ని టీఆర్ఎస్ వాళ్లు తమ ఖాతాలో వేసుకున్నారు : సీఎం రేవంత్

తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలిసిన అందరికీ నల్గొండ చరిత్ర తెలుసునని రేవంత్ రెడ్డి అన్నారు. "తెలంగాణ కోసం తొలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసిందికొండా లక్ష్మణ్ బాపూజీ. మలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసిన వారు.. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. నల్గొండ జిల్లా ప్రజలు గర్వంగా చెప్పుకునేలా.. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దీక్ష కూడా చేశారు. వందల మంది చేసి త్యాగాలు చేసి.. తెలంగాణ సాధిస్తే.. ఆ త్యాగాన్ని టీఆర్ఎస్ వాళ్లు తమ ఖాతాలో వేసుకున్నారు. పెట్రోల్ పోసుకుని అగ్గిపెట్టె తెచ్చుకోని వాళ్లు త్యాగాలు చేసినట్లు చెప్పుకున్నారు. పెట్రోల్ పోసుకుని ప్రాణార్పం చేసిన శ్రీకాంత్‌చారి త్యాగాన్ని ఏమనాలి?. ఏ పదవులు ఆశించకుండా ప్రాణాలు అర్పించిన వారివి త్యాగాలు కావా?" రేవంత్ రెడ్డి వెల్లడించారు.

నిన్న టీఆర్ఎస్, ఇవాళ బీఆర్ఎస్ - రేపు హెచ్ఆర్ఎస్ అవుతుంది : కోమటిరెడ్డి

"కేసీఆర్ పదేళ్లపాటు పేదలకు రేషన్‌కార్డు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం రేషన్‌కార్డులతో పాటు వాటిపై సన్నబియ్యం ఇస్తోంది. రేషన్‌కార్డులపై సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. ప్రతి గ్రామంలో 30-40 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇందిరమ్మ ఇల్లుకు రూ.5 లక్షల చొప్పు ఇస్తున్నాం. పేదలు కట్టుకునే ఇళ్లకు రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. నల్గొండ జిల్లా మీదుగానే బందరు వరకు 6 వరసల హైవే వెళ్తుంది. హ్యామ్‌రోడ్లకు టెండర్లు పిలవకముందే అవినీతి అంటూ హరీశ్‌రావు మాట్లాడారు. పూటకో పేరు మార్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుంది. నిన్న టీఆర్ఎస్, ఇవాళ బీఆర్ఎస్.. రేపు హెచ్ఆర్ఎస్ అవుతుంది. హెచ్ఆర్ఎస్ అంటే హరీశ్‌రావు రాష్ట్ర సమితి అని త్వరలో వస్తుంది. కేసీఆర్ పదేళ్లపాటు నల్గొండ జిల్లాకు మోసం చేశారు. కుర్చీ వేసుకుని కూర్చుని మన ప్రాజెక్టులు కట్టిస్తానని కేసీఆర్ అన్నారు. పదేళ్లలో నల్గొండ జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. నల్గొండ ప్రజలకు మూసీ కష్టాలు కూడా త్వరలోనే తొలగుతాయి. మూసీని పునరుజ్జీవం చేసి నల్గొండ జిల్లాలో కాలుష్యం తగ్గిస్తాం" కోమటిరెడ్డి తెలిపారు.

నల్గొండలో నాగార్జున డిగ్రీ కాలేజీలో సభకు హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

నల్గొండలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. నల్గొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ కార్పొరేషన్‌లో తొలిదశ తాగునీటి ప్రాజెక్టు పనులకు, రూ.83 కోట్లతో తొలిదశ తాగునీటి శుద్ధికేంద్రం పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండలో నాగార్జున డిగ్రీ కాలేజీలో సభకు సీఎం హాజరయ్యారు.

నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తున్నారు. నల్గొండ జిల్లా నుంచే హ్యామ్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నారు. నల్గొండ జిల్లా కనగల్‌లో హ్యామ్‌రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నారు. కనగల్‌లో హ్యామ్‌రోడ్ల పైలాన్‌ను ఆవిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా పర్యటనకు బయలుదేరిన సీఎం రేవంత్‌రెడ్డి

నల్గొండ జిల్లా పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి బయలుదేరారు. నల్గొండలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.

కాసేపట్లో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన

కాసేపట్లో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. కనగల్‌లో హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరించనున్నారు. నల్గొండ కార్పొరేషన్‌లో తొలిదశ తాగునీటి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేస్తారు. నల్గొండ నాగార్జున డిగ్రీ కాలేజీలో సభకు హాజరుకానున్న సీఎం రాష్ట్రవ్యాప్తంగా రూ.13 వేల కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. హ్యామ్ విధానంలో 441 రోడ్ల ఉన్నతీకరణకు ఇప్పటికే సర్కార్ నిర్ణయం తీసుకుంది. నల్గొండ జిల్లాలో సుమారు రూ.1,100 కోట్లతో రోడ్ల అభివృద్ధి చేయనున్నారు. నల్గొండ వైద్య కళాశాల నుంచి మేళ్లదుప్పలపల్లి వరకు రోడ్ల విస్తరణ పనులు చేపట్టనున్నారు.

## సంతానం భారం కాదు, సంపద
## - పిల్లల పెంపకంలో తండ్రి బాధ్యత తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి - వారి ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారుల తల్లి దండ్రు లుతో సీఎం మాట్లా డారు. పిల్లల పెంపకం భారంగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగానికి, ఉపాధికి వెళు తున్న మహి ళలు పిల్లల పెంపకం లో ఎలా సమన్వయం చేసు కుంటు న్నారని అడిగారు.

: ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చిన్నారుల్ని కని, పెంచడం, వారి అలనాపాలనా చూసుకోవడం తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదని తెలిపారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉంటే పిల్లల పెంపకంలో భాగస్వాములు అయ్యేవారని గుర్తుచేశారు. వారిని విలువలతో పెంచడంలో నాడు అమ్మమ్మలు, తాతయ్యలు, ఇతర కుటుంబ సభ్యులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించేవారని గుర్తుచేశారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని అలాంటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని చంద్రబాబు తెలిపారు. సంతానాన్ని సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలని చెప్పారు. సంతానం అంటే సంపద అనే పరిస్థితి వస్తోందని వెల్లడించారు. అందుకే ఇద్దరు అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ విషయంలో ముందుగా తల్లిదండ్రులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

## అమరావతిపై వైసీపీ కక్షగట్టింది: మంత్రి నాదెండ్ల మనోహర్



మొదటిపేజీ తరువాయి - ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. జగన్ మోహన్ రెడ్డి పాలన విధ్వంసంతోనే మొదలైందని, ప్రజావేదిక కూల్చివేత నుంచి నేటి రాళ్ల దాడి వరకు వైసీపీ దుష్ట ఆలోచనలు బయటపడుతూనే ఉన్నాయని ఆరోపించారు. మూడు రాజధానుల పేరుతో గతంలో రైతులను నట్టేట ముంచారని, ఇప్పుడు ప్రజలు తిరస్కరించినా "మావిగన్" వంటి విచిత్రమైన పేర్లతో హాస్యాస్పదంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం కావడాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని మనోహర్ పేర్కొన్నారు. భవన నిర్మాణాలు, రహదారుల పనులు చురుగ్గా సాగుతుండటాన్ని చూసి ఓర్వలేక, రాజధానిలో అలజడి సృష్టించేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. వైసీపీ అనాలోచిత చర్యలను ప్రజలు తప్పకుండా తిప్పికొడతారని ఆయన హెచ్చరించారు.

## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో
## పవన్ కల్యాణ్ ను అడగండి: కవిత

మొదటిపేజీ తరువాయి - ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం' సినిమా టైటిల్‌పై సోషల్ మీడియాలో కొద్ది రోజులుగా తీవ్ర దుమారం రేగుతోంది. ముఖ్యంగా కొందరు ఆంధ్ర నెటిజన్లు తెలంగాణ యాసను, ఈ పదాన్ని కించపరిచేలా ట్రోల్ చేస్తుండటం వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో కవిత స్పందిస్తూ, తెలంగాణ భాష, అస్తిత్వంపై దాడి జరుగుతున్నా కాంగ్రెస్, బీజేపీ, చివరికి సొంత పార్టీ బీఆర్ఎస్ కూడా మౌనంగా ఉండటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రంలో మరోసారి ఉద్యమకాలం నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. అప్పుడు మనల్ని, మన భాషను ఎలా అయితే అవాకులు చెవాకులు పేలారో, ఇప్పుడు మళ్లీ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనమందరం ఈ విషయాన్ని గమనించుకోవాలి. నిన్నగాక మొన్న 'ఇడుపు కాయితం' అనే పేరుతో ఒక సినిమా వచ్చింది. ఈ పేరు అర్థం కావడం లేదంటూ కొందరు దానిపై ట్రోలింగ్ చేస్తున్నారు. తెలంగాణ యాసను అవమానించడమే దీని వెనుక ఉన్న ఉద్దేశం. నేను ఒకటే సూటిగా అడుగుతున్నా... 'ఇడుపు కాయితం' అంటే అర్థం తెలియకపోతే, వెళ్లి సినిమా నటుడు పవన్ కళ్యాణ్‌ను అడగండి. ఆయనకు ఆ పదం అర్థం బాగా తెలుసు, కచ్చితంగా వివరిస్తారు. మా భాషను, యాసను అవహేళన చేసినందుకే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. ఇంకోసారి ఇటువంటి వెకిలి ప్రయత్నాలు చేయకండి. ఒకరి భాషను ఒకరం, ఒకరి సంస్కృతిని ఒకరం గౌరవించుకుందాం. అందరం కలిసే ఉందాం. కానీ, తెలంగాణను అవమానిస్తాం, మా భాషను కించపరుస్తాం అంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. తెలంగాణ భాషను ఇంతగా కించపరుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నోరు మెదపదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదు. ఇక బీజేపీ సంగతి సరేసరి. దేశంలోని సమస్యలు తప్ప, తెలంగాణ గురించి వారికి పట్టదు. బీఆర్ఎస్ పార్టీ కూడా మాట్లాడదు. ఎందుకంటే, అందులో ఓ గుంటనక్క ఉంది. ఆయన వ్యాపారాలన్నీ ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారితోనే ముడిపడి ఉన్నాయి" అని ఆరోపించారు.ం

## కువైట్, బహ్రెయిన్‌లపై విరుచుకుపడిన ఇరాన్..
## ట్రంప్ హెచ్చరికతో యుద్ధ మేఘాలు!

మొదటిపేజీ తరువాయి - హర్మూజ్ జలసంధి సమీపంలో ఉన్న తమ క్షిపణి కేంద్రాలు, డ్రోన్ గిడ్డంగులు, తీరప్రాంత రాడార్ స్థావరాలపై అమెరికా జరిపిన దాడులకు సమాధానంగానే తాము ఈ సైనిక చర్య చేపట్టినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను కువైట్ వైమానిక రక్షణ వ్యవస్థలు మధ్యలోనే అడ్డుకోగా, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక కేంద్రాల పరిసరాల్లో భారీ అలజడి రేగింది. ఈ దాడుల వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

బహిరంగ హెచ్చరికలు : ఈ దాడి అనంతరం ఇరాన్ నావికాదళం అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలు 'నరకాన్ని చూస్తాయని' వ్యాఖ్యానించింది. అమెరికాయే మొదట శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, హర్మూజ్ జలసంధిలో తమ నిబంధనలను పాటించని నౌకలపై మరిన్ని కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత ఘాటుగా స్పందించారు. ఇరాన్ గనుక ఇలాగే ఒప్పందాలను ఉల్లంఘిస్తూ పోతే వాషింగ్టన్ సైనిక పరంగా ఈ కథను ముగించాల్సి వస్తుందని హెచ్చరించారు. అటువంటి పరిస్థితి వస్తే ప్రపంచ పటంలో 'ఇరాన్ అనే దేశమే ఇకపై ఉనికిలో ఉండదు' అంటూ ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

ముదిరిన సంక్షోభం : హర్మూజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న 'కికు' అనే అంతర్జాతీయ చమురు నౌకపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడికి ప్రతిచర్యగా అమెరికా సైన్యం దాడులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. అమెరికా వరుసగా రెండో రోజు కూడా ఇరాన్ స్థావరాలను ధ్వంసం చేయడంతో ఇరాన్ క్షిపణి దాడులకు దిగింది. ఈ పరిణామాలతో ఇరు దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు జరుగుతున్న దౌత్యపరమైన చర్చలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది.

## శ్రీవారి సేవలో అనంత్ అంబానీ..
## టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం

మొదటిపేజీ తరువాయి - చేరుకున్న అనంత్ అంబానీ, శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులతో సమావేశమైన అనంత్ అంబానీ, తిరుమలలో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలోనే ఆయన భారీ విరాళంపై ప్రకటన చేశారు. కేవలం ఎలక్ట్రిక్ బస్సులను అందించడమే కాకుండా వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కూడా నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ బస్సులను నడిపే డ్రైవర్ల జీతభత్యాలను సైతం పూర్తిగా రిలయన్స్ సంస్థే భరిస్తుందని స్పష్టం చేశారు. అనంత్ అంబానీ తీసుకున్న ఈ నిర్ణయంపై టీటీడీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వారాంతం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 26 గంటల సమయం పడుతోంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సోమవారం నాటి వీఐపీ బ్రేక్ దర్శనాలతో పాటు శ్రీవాణి దర్శనాలను కూడా రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది.

## పేద పిల్లలకు మంచి భోజనం పెడుతుంటే ఏడుపా?..



మొదటిపేజీ తరువాయి - 38 మంది హెడ్ కుక్స్, 22 మంది అసిస్టెంట్ కుక్స్, 256 మంది హెల్పర్లు, సుమారు 76 మంది డ్రైవర్లకు ఉపాధి లభించ బోతోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందికి అదనపు ఉపాధి కల్పిస్తుంటే జగన్ ఎందుకు ఏడుస్తున్నారు? పేదలు బాగుపడటం ఆయనకు ఇష్టం లేదా?" అని లోకేశ్ ప్రశ్నించారు. వేతనాల బకాయిల ఆరోపణలను కూడా లోకేశ్ తోసిపుచ్చారు. "కడప జిల్లాలోని 3,450 మంది కుక్-కమ్-హెల్పర్లకు 2026 ఏప్రిల్ నెల వరకు జీతాలు పూర్తిగా చెల్లించాం. మే నెలలో పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో గౌరవ వేతనం చెల్లింపు ఉండదు. జూన్ నెల ఇంకా పూర్తి కాలేదు. మరి జగన్ ఎవరి బకాయిల గురించి ఫేక్ ఆరోపణలు చేశారో చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుతో విద్యార్థులకు మరింత పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. "పేద పిల్లలకు మంచి భోజనం అందించడాన్ని, వారి ఆరోగ్యాన్ని కూడా సహించలేకపోతే ఎలా జగన్ గారు?" అంటూ మంత్రి లోకేశ్ చురకలంటించారు.

## ప్రభుత్వ బడుల్లో స్మార్ట్ కిచెన్లు - జగన్ ఆరోపణలపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు



మొదటిపేజీ తరువాయి - మెరుగైన ఆహారం అందు తుండగా..

వేలాది మంది మహిళలు, పేదలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయని చెప్పారు. కడపలో పైలట్ ప్రాజెక్టు విజయవంతం : వైఎస్సార్ కడప జిల్లాలో ఐదు స్మార్ట్ కిచెన్లను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించినట్లు లోకేశ్ తెలిపారు. ఈ కిచెన్ల పరిధిలో ఇప్పటికే పనిచేస్తున్న 233 మంది కుక్-కమ్-హెల్పర్లు యథావిధిగా తమ విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల ఉపాధికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేశారు.

కొత్త కిచెన్లతో మరిన్ని ఉద్యోగాలు : జిల్లాలో మరో 33 స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. వీటి ద్వారా ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలతో పాటు అదనంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 38 మంది హెడ్ కుక్స్, 22 మంది అసిస్టెంట్ కుక్స్, 256 మంది హెల్పర్లు, సుమారు 76 మంది డ్రైవర్లకు కొత్తగా ఉద్యోగాలు లభించనున్నాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్ల విస్తరణతో వేలాది మందికి ఉపాధి కల్పించే అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.

వేతనాలపై ఆరోపణలు నిరాధారం : స్మార్ట్ కిచెన్ల నిర్వహణలో పనిచేస్తున్న కుక్-కమ్-హెల్పర్లకు వేతనాలు చెల్లించలేదన్న ఆరోపణలను కూడా లోకేశ్ ఖండించారు. వైఎస్సార్ కడప జిల్లాలో పనిచేస్తున్న మొత్తం 3,450 మంది కుక్-కమ్-హెల్పర్లకు 2026 ఏప్రిల్ నెల వరకు గౌరవ వేతనాలు పూర్తిగా చెల్లించినట్లు తెలిపారు. మే నెలలో పాఠశాలలకు వేసవి సెలవులు ఉండటంతో ఆ నెలకు గౌరవ వేతనాల చెల్లింపు ఉండదని స్పష్టం చేశారు. జూన్ నెల ఇంకా పూర్తికాకముందే బకాయిలపై ఆరోపణలు చేయడం వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. జగన్ ఎవరి బకాయిలు గురించి ఫేక్ ఆరోపణలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం లక్ష్యం : స్మార్ట్ కిచెన్ల ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మరింత పరిశుభ్రమైన, నాణ్యమైన, ప్రమాణాలకు అనుగుణమైన మధ్యాహ్న భోజనం అందించడమేనని మంత్రి వివరించారు. ఆధునిక వంటశాలల ద్వారా ఆహార నాణ్యత మెరుగుపడటం ఉంటుందని చెప్పారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా వారి విద్యాభ్యాసంపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు.

జగన్‌పై లోకేశ్ ప్రశ్నలు :

పేద పిల్లలకు మంచి ఆహారం అందించడం, మహిళలకు ఉపాధి కల్పించడం కూడా సహించలేకపోతే ఎలా అని మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను లోకేశ్ ప్రశ్నించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై తప్పుడు ఆరోపణలు చేయకుండా, వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదని ఆయన అన్నారు.

# మంథనిలో ఘనంగా పై నెట్వర్క్ దినోత్సవం




**మంథని, జూన్ 28 (వార్త సంధ్య) :** జిసివి పై నెట్వర్క్ దినోత్సవం మంథనిలో ఆదివారం పయనియర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయనిర్స్ బండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. పై 2 డే) అనేది పై నెట్‌వర్క్ కమ్యూనిటీ జరుపుకునే ఒక ముఖ్యమైన వార్షికోత్సవం అన్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్ 28న దీనిని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పయనియర్స్ తూర్పాటి రాము, పెండ్యాల రామ్ కుమార్, కోలేటి శ్రీనివాస్, నారమల్ల కృష్ణ, కాసు సమ్మయ్య, దాసరి ధర్మేందర్, గంధం అంజి బాబు, చింతకింది చరణ్, బోడ్డేల రవి, మంతెన రాజేశం లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గుంజపడుగులో విజయవంతంగా పోలియో చుక్కల కార్యక్రమం



**మంథని, జూన్ 28(వార్త సంధ్య) :** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో 5 సంవత్సరాలలో పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ పోలియో రహిత గ్రామంగా గుంజపడుగు గ్రామాన్ని తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని ఆమె గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు గ్రామంలో అమలవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ , ఎంఎల్ పిహెచ్ వైష్ణవి, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యన్నపాలెం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం



**చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 28 (ఆదివారం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్ మరియు ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఏ చిన్నారినీ ఈ కార్యక్రమానికి దూరం చేయవద్దని కోరారు. దేశవ్యాప్తంగా జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, రాము, ఆశా వర్కర్లు, పల్స్ పోలియో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

### - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, జూన్ 28(వార్త సంధ్య) :** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఆయన సందర్శించి, పల్లె దవాఖాన డాక్టర్ శివానితో కలిసి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, పిల్లలకు సాధారణ టీకాలు వేయించినప్పటికీ ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో కూడా తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు స్వప్న, అనురాధ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా కనగల్ ఏఎంసీ మార్కెట్ యార్డ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 28. :** ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్. కాసేపట్లో కనగల్ ఏఎంసి మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ రోడ్స్ పైలాన్ ను ఆవిష్కరించనున్న సీఎం. అనంతరం నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకోనున్న ముఖ్యమంత్రి రూ.83 కోట్లతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్-1 కు శంకుస్థాపన చేయనున్న సీఎం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరుకానున్న సీఎం.

## ఖమ్మంపల్లిలో ప్రభుత్వ భూమి నుంచి అక్రమ ఎర్రమట్టి తరలింపు

### ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు కొంత మంది కుట్ర

### మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో తీర్థాల కొమురెల్లి




**మంథని, జూన్ 28(వార్త సంధ్య) :** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ శివారులో ఉన్న సర్వే నంబర్ 617లో ప్రభుత్వ భూమికి చెందిన ఎర్రమట్టి గుట్టలను గత కొంతకాలంగా అక్రమంగా తవ్వి తరలిస్తున్నారని ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల కొమురెల్లి ఆదివారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆరోపించారు.తవ్విన మట్టిని అదే సర్వే నంబర్‌లోని మరో ప్రభుత్వ భూమిలో డంపింగ్ చేస్తున్నారని, అనంతరం ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ, రెవెన్యూ, మైనింగ్ లేదా పోలీసు శాఖల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలు చెల్లించకుండా ప్రకృతి సంపదను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.అక్రమంగా తవ్విన ఎర్రమట్టిని ట్రాక్టర్ల ద్వారా విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని మానేరు ప్రాంతం నుంచి కూడా అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై రెవెన్యూ, మైనింగ్, పోలీసు, జిల్లా పంచాయతీ శాఖల అధికారులు వెంటనే స్పందించి అక్రమ తవ్వకాలు, రవాణాపై విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తీర్థాల కొమురెల్లి కోరారు.

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గయ పివి నరసింహారావు జయంతి



**మంథని, జూన్ 28(వార్త సంధ్య) :** మంథని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు క్యాంప్ కార్యలయంలో మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి ఘనంగా నిర్వహించారు. భారత మాజీ ప్రధాని పదవిని అధిష్టించిన ఒకే ఒక్కడు తెలుగువాడు పీవీ నరసింహారావు దేశానికే అయన చేసిన సేవలు గాను భారతరత్న అందించి గౌరవించిన కేంద్ర ప్రభుత్వం. ఈ సందర్భంగా నాయకులు మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న,ఎలక్ట్రిసిటీ బోర్డు మెంబెర్ శేశి భూషను కాచే, ఎస్సి సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, మాజీ వ్యవసాయ కమిటీ అధ్యక్షులు అజీమ్ ఖాన్ మాట్లాడుతూ..భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన ఒకే ఒక్కడు తెలుగువాడు భారతరత్న పివి నరసింహారావు..పివి గా ప్రసిద్దుడైనా అయన బాహుబషావేత్త,రచయిత,భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవత్మాకమైన సంస్కరణలకు బీజంవేసి కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్న వ్యక్తి 1957లో మంథని నియోజకవర్గం నుండి శాసనసభ్యడిగా రాజకీయాజీవితం ఆరంభించిన పివి రాష్ట్ర మంత్రిగా ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధాన మంత్రి పదవిని చేపట్టాడు కాంగ్రెస్ నేతృత్వం లో తగిన సంఖ్యబలం లేని మైనారిటీ ప్రభుత్వన్ని పూర్తి కాలం పాటు నడిపించడం అతని ఘనకార్యం తెలంగాణ లోని వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలో 1921 జూన్ 28న రుక్న భాయ్ సీతారామ రావు దంపతులకు పివి జన్మించారు. వరంగల్ జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలు పెట్టాడని,సరళీకృత ఆర్థిక సంస్కరణలతో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన మహోన్నత దార్శనికుడు, మాజీ ప్రధాని పి. వి. నరసింహా రావు ఆశయాలకు వారసత్వంగా నిలిచిన మంథని గడ్డ నేడు మరోసారి అభివృద్ధికి చిరునామాగా మారుతోందని నాయకులు కొనియాడారు. పి.వి. నరసింహా రావు చూపిన దూరదృష్టి, అభివృద్ధి భావజాలాన్ని స్ఫూర్తిగా తీసుకొని, మంథని ప్రజాప్రతినిధిగా దుద్దిళ్ల శ్రీదర్ బాబు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రెవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ, బహుళజాతి పరిశ్రమలను తీసుకువచ్చి, వేలాది మంది యువతకు ఉపాధి - ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ తెలంగాణను పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు విశేష కృషి చేస్తు న్నారని, పి.వి. కలలు కన్న ప్రగతిని మంత్రి శ్రీదర్ బాబు నాయకత్వంలో తెలంగాణ సాకారంతో మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నాయకులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు,గ్రామ సర్పంచ్ లు, గ్రామ ఉప సర్పంచ్ లు, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డుసభ్యులు మరియు అన్ని విభాగల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు



**ఎల్బీనగర్ ప్రతినిధి, జూన్ 28 (వార్త సంధ్య):** కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నందు నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా నమోదు కావడానికి అవసరమైన పత్రాలను సమర్పించాలని, ఎవరికైనా సమస్యలు ఉంటే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారస పార్టీ నాయకులు ఇటికల యాదగిరి,దీప్ లాల్,మహమ్మద్ యాసిన్,బిఎల్ ఓ అనిత స్థానిక ప్రజలు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన పొందారు.

## నిజాంబాద్ ఆర్మూర్ లో భరత్ చంద్ర స్కూల్లో ఒక ఉర్దూ టీచర్ ఆమేర్ అనే ఉపాధ్యాయుడు ఉర్దూ క్లాసు తీసుకోండగా బిజెపి వాళ్లు ఆర్ఎస్ఎస్ మంజుల బాలు అనే బిజెపి నాయకుడు మరి బిజెపి కార్యకర్తలు గుండాలు స్కూలుకు లోపలకు వెళ్లి ఒక ఉర్దూ టీచర్ ఆమేర్ పైన మరి ఎస్ హెచ్ ఓ సబ్ ఇన్స్పెక్టర్ సమక్షంలోనే ఈ యొక్క దాడి జరగడం జరిగింది



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 28. :**మరి అక్కడ ఉన్న పోలీసులు మరి ఏం చేస్తున్నారు చూస్తుండగానే బిజెపి నాయకుడు చెంపపై దెబ్బ కొట్టి మరి మేనేజ్మెంట్ స్కూల్ పైన దాడి చేయడం జరిగింది మరి నిజాంబాద్ పోలీస్ కమిషనర్ ని నేను సయ్యద్ ఫసి హుస్సేన్ రాష్ట్ర కార్యదర్శి కోరుతూబిజెపి వాళ్లని అరెస్టు చేసి వాళ్ళ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను మరి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న టీచర్లు గాని ఉపాధ్యాయులు గాని అసోసియేషన్ వాళ్లకు నేను ఒక విన్నపము చేస్తున్నాను మీరు రోడ్డు పైకి రావాలి ధర్నాలు చేయాలి ర్యాలీలు తీయాలి రాష్ట్రంలో ఉన్న ఉర్దూ టీచర్లు గానీ మరి ఏ సబ్జెక్టు టీచర్లైతేనేమి మీరు అందరు కలిసి ఏకమై ధర్నాలో పాల్గొనాలి లేదంటే ఈ బీజేపీ వాళ్లు ఆర్ఎస్ఎస్ గుండాలు ఇలాంటి సంఘటనలు మళ్లీ చేస్తూ ఉంటారు మీరు తప్పకుండా వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలంటే మీరు రోడ్డు పైకి రావాలి మరి ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సబ్ ఇన్స్పెక్టర్ నే వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడం జరిగింది సయ్యద్ ఫసి హుస్సేన్ కార్యదర్శి తెలిపారు

## నల్గొండ జిల్లా కనగల్ ఏఎంసీ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ రోడ్స్ పైలాన్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 28.:** హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్.ఎంపీ రఘువీర్ రెడ్డి,ఎంఎల్ ఏ లు జైవీర్ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి,బాలు నాయక్, ఎంఎల్సీ నెల్లికంటి సత్యం. 13,006 కోట్లతో 6,092 కిలోమీటర్ల మేర 441 రహదారుల నిర్మాణం.

## మాలల హక్కుల కోసం పోరాడేందుకు ముందుంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 28 :** మాల హక్కుల కోసం తాను పోరాడేందుకు ముందు ఉంటానని తనకు పదవి ముఖ్యం కాదని రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణతో మాలలకు తీవ్రంగా నష్టపోయారని రోస్టర్ పాయింట్ లో మాల కులాలకు మాల ఉపకులాలు విద్యా ఉద్యోగ సంఘాల్లో అన్యాయం జరిగిందని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు సైదాబాద్ లోని సామ్రాట్ కాంప్లెక్స్ లో జరిగిన మాల మహానాడు రాష్ట్ర నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోస్టర్ పాయింట్ల సర్దితేందుకు స్పెషల్ కమిటీ వేయాలని రాష్ట్ర కేబినెట్ సమావేశం తాను ప్రతిపాదించాలని ఆయన గుర్తు చేశారు. రోస్టర్ పాయింట్ల విషయమై తాను కోర్టులో లీగల్ గా కొట్లాడుతున్నామని ఇందుకు మాల ఎమ్మెల్యేలు అధికారులు ముందుకు రావాలని వివేక్ వెంకటస్వామి కోరారు సమావేశానికి అధ్యక్షత వహించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గుల వెంకటేష్ మాట్లాడుతూ మాలలకు జరిగిన అన్యాయంపై ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

## ఎర్రగుంట పీహెచ్సీలో తాగునీటి సమస్యపై స్పందించిన మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్



**చంద్రుగొండ ప్రతినిధి జూన్: 28(వార్త సంధ్య) :** అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో నెలకొన్న తాగునీటి సమస్యపై మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్ ఆదివారం స్పందించారు. ఆస్పత్రిని సందర్శించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, రోగులు మరియు సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆస్పత్రిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తన సొంత ఖర్చులతో నీటి మోటర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ఆరోగ్య కేంద్రంలో ఇలాంటి సమస్యలు ఉండటం బాధాకరమని అన్నారు. అధికారులు, సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యను పరిష్కరించి, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## రెండు చుక్కలు.. నిండు జీవితానికి ఆధారం

### 55వ డివిజన్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ హరిహరన్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 28 (వార్త సంధ్య):** దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించేందుకు ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని 55వ డివిజన్ కార్పొరేటర్ సింగర హరిహరన్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో-2026 కార్యక్రమంలో భాగంగా 55వ డివిజన్ కూలీలైన్‌లోని 7వ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. పోలియో నిర్మూలనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. “రెండు చుక్కలు నిండు జీవితానికి ఆధారం” అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. భారతదేశం పోలియో రహిత దేశంగా కొనసాగాలంటే ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ ప్రసన్న, పద్మ, సుజాత, రజిని, రాధ, ఆశా వర్కర్లు, డివిజన్ పెద్దలు, మహిళలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి సర్పంచ్ వజ్జ ఈశ్వరమ్మ





**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 28 (వార్త సంధ్య) :** లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వజ్జ ఈశ్వరమ్మ చిన్నారుల ఆరోగ్య రక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొంటూ, తల్లిదండ్రులందరూ తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. పుట్టిన పసికందు నుంచి ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా జీవితాంతం పక్షవాతం వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పించవచ్చని తెలిపారు. మొదటి రోజు బూత్‌లకు రాలేకపోయిన చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంద గబ్రెలు, వార్డు సభ్యుడు రామగిరి సాయిబాబు, ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్‌లో సెంట్రల్ లైటింగ్ సమస్య..

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

**ఫిర్యాదులు చేసినా స్పందించని కార్పొరేషన్ అధికారులు**



**కొత్తగూడెం, జూన్ 28 (వార్త సంధ్య) :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ 23వ డివిజన్‌లో సెంట్రల్ లైటింగ్ సమస్య తీవ్రంగా ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జియో పెట్రోల్ బంకు నుంచి హెచ్‌పీ పెట్రోల్ బంకు, వేపలగడ్డ, మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల హాస్టల్ వరకు ఉన్న సెంట్రల్ లైట్లు సరిగా వెలగకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ఇటీవల జియో పెట్రోల్ బంకు సమీపంలో ఓ లారీ సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని దెబ్బతీసిన ఘటనకు దాదాపు రెండు నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు కార్పొరేషన్ అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోయిందని తెలిపారు. ప్రస్తుతం సెంట్రల్ లైట్లు ఒక సెకండ్ పాటు వెలిగి వెంటనే ఆరిపోతుండగా, రాత్రి సుమారు 8:30 గంటల తర్వాత మాత్రమే కొంత వెలుతురు వస్తోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్య ఎక్కడ ఉందో గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టి సెంట్రల్ లైటింగ్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కార్పొరేషన్ అధికారులను కోరుతున్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా 'జానపద గేయాలు - రౌంజా కళా వాయిద్య' ప్రదర్శన




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 28 :** తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా 89వ రోజు నిర్వహించిన జానపద గేయాలు మరియు రౌంజా కళా వాయిద్యం కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. జూన్ 28, 2026న రవీంద్రభారతిలోని "పాల్కురికి సోమన్న మూల" వేదికపై ప్రాంగణంలో "జానపద గేయాలు – రౌంజా కళా వాయిద్యం" ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆకట్టుకున్న జానపద గేయాలు: శ్రీమతి పద్మ బృందం, నగర్ కర్నూల్ జిల్లా బృందం జానపద గేయాలు తెలంగాణ మట్టి వాసనలను, పల్లె జీవనాన్ని ప్రతిబింబించేలా కళాకారులు పాడిన జానపద పల్లె పాటలు పట్టణాన్ని ఆకట్టుకున్నాయి. రౌంజా వాయిద్య గంభీర ధ్వనులు: కళాకారులు శ్రీ రౌంజా అర్జున్, మెదక్ జిల్లా బృందం తమ రౌంజా వాయిద్యంతో సదస్యులను మంత్రముగ్ధులను చేశారు. వీరత్వానికి, భక్తికి ప్రతీకగా నిలిచే ఈ వాయిద్య శైలి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నర్సింహా రెడ్డి, ఐఏఎస్ సహాయ సంచాలకులు, పి. నర్సింలు , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పి.విజయ్ కుమార్ కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. సాంస్కృతిక సలహా మండలి సభ్యులు శ్రీ ముచర్ల దినకర్ పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జానపద, సామాజిక చైతన్య గీతాలను ఆలపించి సభకు ఉత్సాహభరితమైన వాతావరణాన్ని కల్పించారు. వారి ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణను పొందాయి.

## ఓటరు సమగ్ర విచారణ ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఓటరు సమగ్ర విచారణ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ కమ్మ సంఘం కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ బండి రమేష్ గారు మూసాపేట్ డివిజన్‌లోని పోలింగ్ బూత్ నెం. 176, 177 పరిధిలో జరుగుతున్న ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. బీఎల్‌ఓలు ఊర్మిళ, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సప్పిడి భాస్కర్‌లతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల ధృవీకరణ కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు కాస నర్సింహా యాదవ్, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్, భాశెట్టి ప్రభాకర్, ఎండీ నయీమ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

**ఐదేళ్ల లోపు పిల్లలకు చుక్కల మందు వేయించిన బండి రమేష్**



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం అత్యంత విస్తృతంగా జరిగింది. కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆశీర్వదించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరూ తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. తెలంగాణను పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత పటిష్టంగా ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బాపమ్మాయ్, హెల్త్ అసిస్టెంట్లు రోజా, సుజాతలతో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి, రంగమోహన్, రామారావు, చలసాని నలినీ కాంత్, కళ్యాణ్, వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# కేంద్ర గ్రంథాలయం లో ఎస్ఐఆర్ పై అవగాహన సదస్సు

**ప్రతి అర్హ పౌరుడు ఓటరుగా నమోదు కావాలి**

**గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 28 (వార్త సంధ్య):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఆదేశాలు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ సూచనలతో జిల్లా కేంద్ర గ్రంథాలయం, భద్రాద్రి కొత్తగూడెంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ, జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహిస్తున్న హౌస్-టు-హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ అత్యంత కీలకమని తెలిపారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు అత్యంత విలువైనదని, సరైన ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హ పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని, మరణించిన వారి పేర్లు లేదా ఒకే వ్యక్తి పేర్లు రెండుసార్లు నమోదై ఉంటే వాటి తొలగింపునకు సమాచారం అందించాలని కోరారు. ఇంటి మార్పు జరిగిన వారు కొత్త నియోజకవర్గంలో ఓటరుగా నమోదు చేసుకుని, పాత చోట పేరు తొలగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. యువత, మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు సహా ప్రతి అర్హ పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ఆన్‌లైన్ లేదా నిర్ణీత కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించుకోవచ్చని వివరించారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. "సమగ్ర, పారదర్శక, తప్పులులేని ఓటరు జాబితా తయారీలో అధికారులు మాత్రమే కాదు, ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి. అందరూ సహకరించి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం" అని పసుపులేటి వీరబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి. మణి మృదుల, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంథని భూ కుంభకోణంలో ఆర్డిఓ,ఎంఆర్ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి...

**రెవెన్యూ డీటీ ని సైతం జిల్లా అధికారులు విచారించాలి...?**

**జీపిఓ ,ఆర్ ఐ సస్పెండ్ విచారకరం...**

**ఖానాపూర్ భూ వివాదం పై సమగ్ర విచారణ జరిపించాలి..**

**ప్రజా సంఘాల డిమాండ్.**



**మంథని, జూన్ 28 (వార్త సంధ్య) :** మంథని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ మాట్లాడుతూ ఒక వైపు ప్రభుత్వం "భూభారతి" రైతులకు వరం అని గొప్పలు చెబుతుంటే, మరోవైపు మంథనిలో రెవెన్యూ అధికారులు"కరెన్సీ" కి దాసోహమై పేదల భూములను అక్రమ పట్టాలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అని మండిపడ్డారు. మంథని మండలం మంథని రెవెన్యూ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులు అండదండలతో జరిగిన మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో విరసత్ అక్రమ పట్టా భూవివాదం రోజు రోజు కు ముదురుతుందని అన్నారు. వివరాల్లోకి వెళితే మంథని పరిధి బన్న చెరువు శివారు సర్వే నంబర్ 183/ఏ /1 డ 183/ఏ /2 కు సంబంధించిన వ్యవసాయ భూమి పట్టా వ్యవహారం రెవెన్యూ శాఖలో తీవ్ర కలకలం లేవనెత్తింది. రెవెన్యూ అధికారుల సహకారంతో బ్రతికున్న వ్యక్తిని రికార్డుల్లో చంపేసి తప్పుడు సర్టిఫికెట్లతో మరొక వ్యక్తికి భూమిని పట్టా చేయడం జరిగిందని. పేద కుటుంబాలకు చెందిన రైతులు ఎన్నో ఏండ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు పట్టాలు చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయలేదని చెప్పే మంథని ఎమ్మార్వో,ఆర్డిఓ లు బ్రతికి ఉన్న వ్యక్తిని చంపినట్లుగా ధ్రువీకరించి వేరే వ్యక్తులకు ఎలా పట్టా చేశారని మండిపడ్డారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ ఇతర మరణ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వమంటేనే నేనే స్వయంగా ఎంక్వైరీ చేస్తానని నీతి వాక్యాలు మాట్లాడే మంథని ఎమ్మార్వో ఏకంగా అక్రమ పట్టా జరుగుతుంటే ఎలా చూస్తూ ఉన్నారని అన్నారు. ఒక పక్క మంథని మొత్తం ఖానాపూర్ భూవివాదం జరుగుతుంటే తనకేమీ తెలియనట్లుగా తన కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా ఆర్డీవో కార్యాలయంలో దాక్కున్న మంథని ఎమ్మార్వో ఇంకా ఎన్ని అక్రమ పట్టాలు చేశారో బహిరంగ ప్రకటన చేయాలని అన్నారు. జిల్లా అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఇద్దరు కిందిస్థాయి రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయడమే కాకుండా ఖానాపూర్ భూవివాదంలో సమగ్ర విచారణ జరిపి పేదల భూములపై కన్నేసి బతికున్నోళ్లనే చంపేస్తున్నా మంథని రెవెన్యూ ఉన్నత స్థాయి అధికారుల తీరు పైన గత రెండేళ్లలో జరిగిన భూ మ్యూటేషన్ల,పట్టా మార్పుల పైన సమగ్ర ఆడిట్ చేయాలని...ఖానాపూర్ భూవివాదంపై జిల్లా యంత్రాంగం పూర్తి విచారణ జరిపి ఖానాపూర్ భూ కుంభకోణంలో పాత్ర వహించిన ఆర్డిఓ,ఎమ్మార్వోను వెంటనే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఈ భూ వివాదం పై రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, తెలంగాణ ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు రవి పాల్గొన్నారు.

# సైమన్ కమీషన్ గో బ్యాక్ అన్నవాళ్ళంతా దేశద్రోహులే!



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 28. :** సైమన్ కమీషన్ అనేది భారతదేశంలో డిప్రెస్డ్ క్లాసెస్ మరియు అంటరానివారు ఉన్నారు. వారికి దేశంలో మనుషులుగా ప్రభుత్వ గుర్తింపు లేదు. వారికి కూడా ప్రభుత్వంలో ప్రాతి నిధ్యం అవసరం దానికి గాను రాజ్యాంగ సవరణ చేసి వారికి చట్ట సభలలో ప్రాతినిధ్యం ఇవ్వాలంటూ డా. అంబేద్కర్ అధ్యక్షన బ్రిటీష్ ప్రభుత్వాని ఆర్జీ పెట్టుకోవడం జరిగింది. అంటరాని వారికి ఈ దేశంలో కనీస హక్కులు లేవు అని వారికి హక్కులు కల్పించాలని బాబాసాహెబ్ అంబేద్కర్ బ్రిటిష్ ప్రభుత్వం కోరడం వల్ల బ్రిటిష్ వారు ఒక కమిషన్ వేశారు అదే సైమన్ కమిషన్.అయితే ఈ దేశంలో అంటరాని వారికి హక్కులు ఇస్తే వారు మా మీద తిరగబడడం చేస్తారు అలాగే వాళ్ళు చేయాల్సిన పనులు మనమే చేయాలి కాబట్టి వారికి హక్కులు రాకుండా చేయాలి అంటే ఒకటే మార్గం ఈ సైమన్ కమిషన్ ను దేశంలోకి రానివ్వక్కుడదు అని ఆనాటి అగ్ర వర్ణాలలో ఉన్న ఆధిపత్య నాయకులు ఒక ప్లాన్ వేశారు ఈ కమిషన్ లో ఒక భారతీయుడు కూడా లేడు అని ఆనాటి ప్రజలను రెచ్చగొట్టి అసలు వాస్తవాన్ని దాచి బ్రిటిష్ వారిని వెనక్కి పంపడం జరిగింది.అదే సైమన్ గో బ్యాక్ వెనుక దాగిన చీకటి రహస్యం. దాని వెనుక దాగిన ఆంతర్యాన్ని ఒక అంబేద్కర్ తప్ప ఎవరూ గ్రహించలేక పోయారు.

దళితులకు కనీస హక్కులు 1932 లో ఇచ్చింది బ్రిటిష్ వారు దానిని కూడా గాంధీ వల్ల కోల్పోవడం జరిగింది

1.భారతీయులకు చట్టసభలలో ప్రాతినితధ్యం ఉంది (ఇందులో అందరు బ్రాహ్మణులే అది వేరే విషయం),2. ముస్లింలకు చట్ట సభలలో ప్రాతినిధ్యం ఉంది

3.పార్సీలకు సిక్కులకు చట్ట సభలలో ప్రాతినిధ్యం ఉంది.,4. భారతీయ క్రైస్తవులకు ప్రాతినిధ్యం ఉంది.,5. ఆంగ్లో ఇండియన్స్ కి ప్రాతినిధ్యం ఉంది.కానీ డిప్రెస్డ్ క్లాసెస్ మరియు అంటరానివారికి చట్ట సభలలో ప్రాతినిధ్యం లేదు. దీనికోసమే డా. అంబేద్కర్ అధ్యక్షతన మాకు చట్ట సభలలో ప్రాతినిధ్యం కావాలని కోరాడు. దానికోసం బ్రిటీష్ ప్రభుత్వం సైమన్ అధ్యక్షతన భారత దేశానికి ఈ డిప్రెస్డ్ క్లాసెస్ మరియు అంటరానివారిపై అధ్యయనం చేయమని పంపించారు. సైమన్ కమీషన్ భారత దేశంలో దిగగానే 'సైమన్ గో బ్యాక్' అంటూ నినాదం ఇచ్చాడు గాంధీ. ఆయన పిలుపు అందుకున్న ప్రతి ఒకరు దానిని వ్యతిరేకించడం ప్రారంభించారు. దట పంజాబ్ లో లాలా లజపతిరాయ్ వ్యతిరేకించి లాఠీ దెబ్బలు తిని మరణించాడు. అంటే భారతదేశంలో మొదటి దేశద్రోహి ఇతడే! డిప్రెస్డ్ క్లాసెస్ అంటరినివారి హక్కులను, వారి బతుకుల మీద మన్ను బోసే ప్రయత్నంలో ప్రాణత్యాగం చేశాడు. పంజాబ్ కేసరి అయ్యాడు. అక్కడి నుండి ముంబాయి వచ్చిన కమిషన్ ను సైమన్ వెల్కం అంటూ అంబేద్కర్ స్వాగతించారు. అక్కడి నుండి స్టడీ చేయడానికి చెన్నై చేరిన కమిషన్ కు టంగుటూరి ప్రకాశం వ్యతిరేకించాడు రొమ్ముచూపి కాల్చండిరా అంటూ తూటాలకు రొమ్ము చూపినందుకు ఆయన కూడా ఆంధ్రకేసరి అయ్యాడు. అదే తమిళనాడులో పెరియార్ వెల్కం సైమన్ అంటూ స్వాగతించాడు. అక్కడి నుండి స్టడీ చేస్తూ కమిషన్ బెంగాల్ వెళ్ళింది అక్కడ జోగెంద్రనాథ్ మండల్ సైమన్ వెల్కం అంటూ స్వాగతం పలికాడు. దేశం అంతటా తిరిగి స్టడీ చేసిన సైమన్ కమీసన్ భారతదేశంలో డిప్రెస్ట్ క్లాసెస్ అయినా మంగలివారు, కుమ్మరివారు, కమ్మరివారు, మేదరివారు, చాకలివారు లాంటి వృత్తి పనులు చేసుకునే వారే కాకుండా అంటరానివారు/అస్పృష్యులు కూడా ఉన్నారు వీరికి చట్ట సభలలో ప్రాతినిధ్యం ఇవ్వవచ్చు అంటూ నివేధికను బ్రిటీష్ ప్రభుత్వానికి సమర్పించారు. దానితో రామ్సే మెక్ డోనాల్డ్ దానిపై విస్తృతమైన చర్చ జరిపిన అనంతరం డా. బి ఆర్ అంబేద్కర్ కోరినట్లు...

1. **ద్యుయెల్ ఓటు**
2. **జనాభాకు తగినంత ప్రాతినిధ్యం**
3. **మా నియోజక వర్గాలలో మేమే పోటీలో ఉండడం**
4. **ఐఎ ఎస్ ఐపిఎస్ కోర్టులలో అడ్వకేట్స్ లాంటివి**
5. **ముఖ్యమంత్రి ప్రధాని లాంటి మంత్రి పదవులు**

ఇలాంటివి అన్నీ కలిపి "కమ్యూనల్ అవార్డ్" రూపంలో అమలు చేయండి అంటూ రేడియోలో ప్రకటించాడు. ఈ ప్రకటన విన్న గాంధీ వీరి బతుకులను మళ్ళీ చీకట్లో నెట్టడానికి ఎరవాడ జైలులో అమరణ నిరహారదీక్షకు పూనుకున్నాడు. ఆ తర్వాత గాంధీ–అంబేద్కర్ మధ్య పూణా ఒడంబడిక ద్వారా ఈ అవకాశాలన్నీ వెనుకకు వెళ్ళాయి. ఆ ఒడంబడిక మీద సంతకం చేస్తూ అంబేద్కర్ గారు 'నామరణ శాసనంపై సంతకం పెడుతున్నాను, లేదు బలవంతంగా గాంధీ ప్రాణాలకోసం పెట్టిస్తున్నారు" అంటూ ఏడ్చుకుంటూ వెనుదిరిగాడు.

**ఇప్పుడు చెప్పండి ఎవరు జాతిపిత ఎవరు జాతి ద్రోహి!**

**ఎవరు భారతీలందరి క్షేమం కోరారు! ఎవరు కాలరాశారు?**

## బాగ్ అంబర్పేట డివిజన్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన వీ.హెచ్ .



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 28 :** మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు అన్నారు. హైదరాబాదు బాగ్ అంబర్‌పేట్ డివిజన్ లో మహిళా సంఘాలకు అధికారులు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షులు మొత రోహిత్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, , డిఎంఓ రజిత రెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా వి హనుమంతరావు మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందేలా కుట్టు మిషన్లు వంటి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సామాజిక సమానత్వం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చేసిన కృషిని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మోతే రోహిత్ మాట్లాడుతూ "మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ. బడుగు, బలహీన వర్గాల మహిళలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పలు పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచుతున్నాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడానికి అవసరమైన శిక్షణ, సహాయం అందిస్తాం" అని తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి. మహిళల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనిమహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం ఎంతో అవసరం. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ప్రతిష్ఠతో ముందుకు రావాలి. మహిళా శక్తి బలోపేతం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో అందజేస్తామని తెలిపారు. కార్యక్రమం శంభుల ఉషశ్రీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో: మోతారోహిత్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, శంభుల ఉషశ్రీ, రజిత రెడ్డి, ఇడెల్లి ప్రభాకర్ కోటశీ అనిల్, రావుల సుధాకర్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ భూముల్ని ఉద్యమకారులకు ఇవ్వాలి: జూపల్లి కృష్ణారావు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 28 :** హైదరాబాదులో వేల ఎకరాలు కబ్జాకు గురవుతున్న సందర్భంలో ఆ భూమిని తెలంగాణ ఉద్యమకారులకు పంచాలని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికి రావలసిన ఫలాలను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి త్వరలో కలిసి ఉద్యమకారుల డిమాండ్లను వివరిస్తానని అన్నారు. గద్దర్ నీ అవమానించారంటే తెలంగాణ రాష్ట్ర మొత్తాన్ని అవమానించినట్లే :డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక గద్దర్ ని అవమానించారంటే రాష్ట్ర మొత్తాన్ని అవమానించినట్లేనని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఈరోజు ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారులను ఏరోజు గౌరవించని కెసిఆర్ వారి కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రంపై కపట ప్రేమ చూపిస్తున్నారని డాక్టరు రవి అన్నారు. కేసీఆర్ ను తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం మరియు వారి అభ్యున్నతి కోసం ఏ రోజు మాట్లాడలేదని అలాంటి వ్యక్తి తెలంగాణ ప్రాంత అస్తిత్వం గురించి మాట్లాడవద్దని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు రావలసిన 250 గజాల ఇంటి స్థలం గుర్తింపు కార్డు పింఛన్ వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం. చివరి ఉద్యమ కారుని గుర్తించే వరకు మా కమిటీ చేస్తుంది: అద్దంకి దయాకర్ ప్రతి ఒక్క ఉద్యమకారునికి ఉద్యమకాండ్లకు రావలసిన ఫలాలు అన్ని అందే విధంగా తమ కమిటీ కచ్చితంగా పనిచేస్తుందని అందరికీ సముచిత న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలంగాణ గుర్తింపు కమిటీ సభ్యులు మోతే శోభన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఎండల ప్రదీప్, శ్రీనాథ్, ఎండి రహీం, బోరెల్లి సురేష్,నక్క మహేష్ ,ఎ. కృష్ణ, రాములు నేత, కురుపాటి సుదర్శన్, బొర్రా సురేష్, సుందర్, కృష్ణ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# 4 శతాబ్దాల తర్వాత పునర్నిర్మాణం

**భద్రాద్రి రాములోరి ఆలయం రీ-మోడలింగ్ షురూ**

**భద్రాచల ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**నాలుగు శతాబ్దాల తర్వాత ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం**

**గోదావరి పుష్కరాలు, ఆలయ నిర్మాణానికి కలిపి రూ.351 కోట్లు కేటాయింపు**



ఎన్నో సంవత్సరాలుగా భక్తులు ఎదురు చూస్తున్న భద్రాద్రి ఆలయ అభివృద్ధికి అడుగులు పడ్డాయి. 4 శతాబ్దాల తర్వాత మళ్లీ ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో భక్తుల్లో ఆనందోత్సవాలు వెల్లువిరుస్తున్నాయి. 400 ఏళ్ల క్రితం భక్త రామదాసు నిర్మించిన భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం అప్పటి కాలంలో అప్పుడు వచ్చే భక్తులకు అనుగుణంగా నిర్మాణం చేశారు. కానీ రానున్న కాలంలో భద్రాద్రి ఆలయానికి భక్తుల రద్దీ క్రమక్రమంగా పెరుగుతుంది. భారీగా వచ్చే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడంలో ఆలస్యం జరుగుతోంది.భద్రాచలంలో పెరుగుతున్న భక్తుల తాకిడి : దక్షిణ భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రానికి భక్తులు భారీగా కదిలి వస్తున్నారు. దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులతో ఆలయ ప్రాంతాలన్నీ నిత్యం రద్దీగా ఉంటున్నాయి. ఉత్సవాల సమయంలో భక్తుల తాకిడి ఇంకా ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వేలాదిగా కదిలి వచ్చే భక్తులకు ఒకేసారి దర్శనం కల్పించడంలో ఆలస్యం జరుగుతోంది.దీంతోపాటు 4 శతాబ్దాల క్రితం నిర్మించిన భద్రాద్రి ఆలయం ప్రాకారాలు పాతపడ్డాయి. ప్రాకారాల్లో కొన్ని కొన్ని రాళ్లు అప్పుడప్పుడు ఊడిపడుతున్నాయి. ప్రాకారాల్లోని రాళ్లు పడకుండా గత సంవత్సరం ఆలయ అధికారులు చుట్టూ ఇనుప మెష్?ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆలయ ప్రాకారాలు నూతనంగా నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వాలు ఆలయ అభివృద్ధిని చేయడానికి పూనుకున్నప్పటికీ వాటిని కార్యాచరణలో పెట్టలేకపోయాయి.గతంలో అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం భద్రాద్రి ఆలయానికి రూ.100 కోట్ల నిధులు ప్రకటించినప్పటికీ వాటిని ఇవ్వలేదు. పదేళ్ల పాటు రూ.100 కోట్లు ఇస్తానని చెప్పిన ఆ ప్రభుత్వం, రూ.100 కూడా ఇవ్వకపోవడంతో అప్పుడు ఆలయ అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఎలాగైనా ఆలయాన్ని అభివృద్ధి చేసి తీరుతానని తెలిపారు.భక్తరామదాసు నిర్మించిన ప్రధాన ఆలయాన్ని రాబోయే గోదావరి పుష్కరాల నాటికి రీ-మోడల్ చేయాలని దృఢ సంకల్పంతో నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నాం. శ్రీరాముని దీవెనలతో, నాణ్యమైన పనులతో, సరైన సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నిర్మిస్తామని రాములవారి భక్తులకు తెలియజేస్తున్నాం - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రిరూ.351 కోట్లు విడుదల : గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ 10 సంవత్సరాల్లో ఒక్కసారి మాత్రమే భద్రాద్రి ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రతి ఏడాది జరిగే సీతారాముల కల్యాణానికి కూడా కేసీఆర్ హాజరు కాకపోవడంతో భక్తుల్లో ఆవేదన కొనసాగింది. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఏడాది సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు విచ్చేసి సీతారాములకు పట్టు వస్త్రాలు, కల్యాణ తలంబ్రాలు సమర్పిస్తున్నారు. భద్రాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన సీతారాముల కల్యాణం రోజు భద్రాద్రికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.351 కోట్లను ఆలయ అభివృద్ధి పనులకు, గోదావరి పుష్కరాల పనులకు విడుదల చేశారు.పవిత్ర గోదావరి నదికి 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు పుష్కరాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పుష్కరాలకు భద్రాద్రి ఆలయానికి కలిపి రూ.351 కోట్ల నిధులను కేటాయించారు. వీటిలో మొదటి విడతగా భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూ.200.89 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం చేశారు. ఆలయ ఆగమ శాస్త్రాన్ని అనుసరించి ఆలయ అర్చకులు వేద పండితులు తదితరులు చెప్పినట్లుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.భద్రాచలంలో కావాల్సిన రహదారి సౌకర్యం, గత సంవత్సరం భక్తులు వచ్చిన దానికంటే ఈసారి ఎక్కువ వచ్చే అవకాశాలు ఉండటంతో ఘాట్లు పెంచుతాము. రానున్న గోదావరి పుష్కరాలకు భక్తులకు అనుగుణంగా భద్రాదిని తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి కోరిక. అందుకోసం పుష్కారాలు, ఘాట్? పనుల కోసం రూ.75 కోట్లు కేటాయించారు. మిగిలిన నగదును ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ నిర్మాణానికి సీఎం విడుదల చేశారు. - తుమ్మల నాగేశ్వరరావు, మంత్రిఅత్యంత సుందరంగా ఆలయ నిర్మాణాలు : ప్రధాన ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం మినహ అన్ని ప్రాకారాలను పునర్నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో చుట్టూ ప్రాకారాలు శ్రీ లక్ష్మీ తయారు అమ్మవారి ఆలయం, అద్దాల మండపం, భద్రిని ఆలయం, ఆలయం పక్కన శివాలయం పైన గల కుసుమ హరినాథ బాబా ఆలయాన్ని కూడా తొలగించనున్నారు. అనంతరం వీటిని అత్యంత సుందరంగా నిర్మించనున్న నేపథ్యంలో వీటిని తొలగిస్తున్నారు. ఈ నేపథ్యంలో చుట్టూ ఉన్న ఆలయాల్లోని దేవతామూర్తులను చిత్రకూట మండపంలో ఉన్న స్వర్ణ వాహనాలను ఆలయం పైన గల భక్త రామదాసు మండపం వద్దకు తరలించారు. ఇంకా మిగిలిన సామాగ్రిని తాతగుడి సెంటర్?లోని ఆలయం వద్దకు తరలించనున్నారు.శనివారం ఆలయ అభివృద్ధి పనులకు కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆలయ ఈవో దామోదర్ రావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ముందుగా హరినాథ్ బాబా ఆలయం కింద గల గోడను తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం చిత్రకూట మండపాన్ని తొలగించనున్నారు.భక్తుల దర్శనాలకు ఏర్పాట్లు : తదుపరి చుట్టూ ప్రాకారాలను తొలగించి ఆలయం పైన భాగంలో ఒకేసారి వేలాదిమంది భక్తులు పట్టేలా విశాలంగా అందంగా తీర్చిదిద్దనున్నారు. క్యూలైన్లన్నీ వేలాదిమంది భక్తులు వెళ్లేలా విశాలంగా నిర్మించనున్నారు. క్యూలైన్ల వద్ద భక్తులు వేచి ఉండటానికి కంపార్ట్మెంటులను కూడా నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వేలాదిమంది భక్తులు వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం సులభంగా అయ్యేలా ఈ ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణ సమయంలో ప్రాకారాలను తొలగించే ప్రక్రియలో భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు ఆపకుండా యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించుకున్నారు.వచ్చే శ్రీరామనవమి సీతారాముల కల్యాణానికి పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పనులను వేగవంతంగా చేయాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ మంత్రి బట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేయడంతో పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి రంగం సిద్ధమైంది. ఇక రానున్న కాలంలో భద్రాద్రి ఆలయం చాలా సంవత్సరాలు చెక్కుచెదరకుండా వేలాదిమంది భక్తులు దర్శించుకునేలా పునర్నిర్మాణం చేయనున్నారు.

# 95 శాతం గంజాయి ఇతర రాష్ట్రాల నుంచే

**ఈ 9 రూట్లలోనే తెలంగాణలోకి**

**తొమ్మిది మార్గాల్లో రాష్టానికి గంజాయి రవాణా**

**95 శాతం పొరుగు రాష్ట్రాల నుంచే**

**దారిలోనే అడ్డుకట్ట వేసేలా ఈగల్ ప్రణాళిక**




నవనాడులనూ కుంగదీసి, నిలువునా నిర్వీర్యం చేసే మాదక ద్రవ్యాల నుంచి యువతను బయటకు తేవాలని తెలంగాణ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. ముందుగా సరిహద్దుల అవతలి నుంచి విచ్చలవిడిగా వస్తున్న గంజాయిని అడ్డుకునేందుకు ఈగల్ అధికారులు ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధమయ్యారు. తెలంగాణను మత్తులో ముంచుతున్న గంజాయి మూలాలపై పోలీసులు దృష్టి సారించారు.గంజాయితో మొదలై - డోస్? సరిపోక ఇతర డ్రగ్స్? వైపు : పొరుగు రాష్ట్రాల నుంచి ముఖ్యంగా తొమ్మిది మార్గాల్లో గంజాయి రవాణా అవుతున్నట్లు గుర్తించారు. రాష్ట్రంలో పల్లె, పట్నం తేడా లేకుండా మత్తు మహమ్మారి విస్తరించడం ప్రస్తుతం కలవరానికి గురి చేస్తోంది. తక్కువ ఖర్చులో, సులభంగా దొరుకుతుండటంతో యువత మొదట గంజాయికి అలవాటు పడుతున్నారు. క్రమేణా డోస్ సరిపోకపోవడంతో ఇతర డ్రగ్స్ వైపు మళ్లుతున్నారు. కుటుంబానికి ఆసరాగా నిలవాల్సిన వయసులో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. చాప కింద నీరులా విస్తరించే ఈ చెడు వ్యసనానికి మూలమైన రవాణా మార్గాలను గుర్తించి, అడ్డుకట్ట వేసేందుకు ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్ (ఈగల్) అధికారులు సిద్ధమవుతున్నారు.చాలా వరకు పోలీసుల నియంత్రణ : ఒకప్పుడు ఉత్తర తెలంగాణలో విరివిగా పండిన గంజాయిని చాలా వరకు పోలీసులు నియంత్రించగలిగారు. ఇప్పుడు 95 శాతం గంజాయి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతాలు, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్?ల నుంచి వస్తున్నట్టు తెలంగాణ పోలీసులు వెల్లడిస్తున్నారు. ఒడిశాలోని మల్కనగిరి, ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం, పాలకొండ, నర్సీపట్నం, అరకు, పాడేరు, జి-మాడుగుల, డొంకరాయి, వరరామచంద్రాపురంతో పాటు ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతున్నట్టు తేలింది. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక చర్యలు తీసుకుంటున్నప్పటికీ రవాణా దందా కొనసాగుతున్నట్లు తెలంగాణలో సరకు పట్టుబడుతున్న సంఘటనలు తార్కాణంగా నిలుస్తున్నాయి.నిఘా పెంచడంతోనే : గత మూడేళ్లలో స్వాధీనం చేసుకున్న గంజాయి మూలాల సమాచారాన్ని విశ్లేషించిన అధికారులు, అది ఏయే మార్గాల ద్వారా వస్తోందో కనిపెట్టారు. హైడ్రోపోనిక్స్ పద్ధతిలో పండించే గంజాయి థాయ్‌లాండ్ నుంచి, దేశీయ గంజాయి 9 రోడ్డు మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తున్నట్లు వారి పరిశీలనలో తేలింది. ఆ మార్గాల్లో నిఘా పెంచడంతో పాటు స్పెషల్ చెక్‌పోస్టుల ఏర్పాటు, ఆకస్మిక తనిఖీల వంటి చర్యలకు రెడీ అవుతున్నారు. స్మగ్లర్లు సొంత, ప్రైవేట్ వాహనాలతో పాటు బస్సులు, రైళ్ల లాంటి ప్రజా రవాణా వ్యవస్థల ద్వారా కూడా తరలిస్తుండటంతో వీటన్నింటిపైనా పకడ్బందీగా దృష్టి సారించారు.ఈ దారుల నుంచే గంజాయి :చిత్రకొండ (ఒడిశా) నుంచి సీలేరు, కొత్తగూడెం, డొంకరాయి, మోతుగూడెం, చింతూరు, భద్రాచలం, ఖమ్మం, సూర్యాపేట, హైదరాబాద్చిత్రకొండ నుంచి సీలేరు, డొంకరాయి, మోతుగూడెం, కోదాడ, రాజమహేంద్రవరం, ఏలూరు, విజయవాడ, సూర్యాపేట, హైదరాబాద్మల్కనగిరి నుంచి కలిమెర (ఒడిశా), కుంట (ఛత్తీస్‌గఢ్), కొత్తగూడెం, చింతూరు, భద్రాచలం, ఖమ్మం, సూర్యాపేట, హైదరాబాద్పాడేరు నుంచి అనకాపల్లి, విజయవాడ, రాజమహేంద్రవరం, కోదాడ, సూర్యాపేట, హైదరాబాద్అరకు నుంచి శృంగవరపుకోట, పెందుర్తి, అనకాపల్లి, రాజమహేంద్రవరం, దేవరపల్లి, విజయవాడ, కోదాడ, సూర్యాపేట, హైదరాబాద్జగ్‌దల్‌పూర్ నుంచి బీజాపూర్ (ఛత్తీస్‌గఢ్), అర్జునగుట్ట, జగిత్యాల, మెట్‌పల్లి, మంచిర్యాల, ధర్మపురి, ఆర్మూర్, నిజామాబాద్ఆకుమామిడికోట, రాజమహేంద్రవరం బైపాస్, మారేడుమిల్లి, రంపచోడవరం, విజయవాడ, సూర్యాపేట, శంషాబాద్ ఓఆర్ఆర్ ఎగ్జిట్-16చింతపల్లి, తుని, జగ్గంపేట, రంపచోడవరం, చింతూరు, లంబసింగి, నర్సీపట్నం, భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లెందు, జనగామ, హైదరాబాద్భద్రాచలం, ములుగు, వెంకటాపురం, తాడ్వాయి, పస్రా, వరంగల్, హైదరాబాద్.గంటకు 2 కిలోల పైన చిక్కుతున్న గంజాయి : గత ఏడాది రాష్ట్రంలో 19,599 కేజీల గంజాయి పట్టుబడింది. అంటే సగటున రోజుకు 53 కిలోలు దొరుకుతుంది. గంటకు రెండు కిలోల పైనే చిక్కుతోందన్న మాట.

# ఆరు నెలలుగా మూడు జిల్లాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న బెబ్బులి

**ఛత్తీస్‌గఢ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశం**

**సాంకేతికతతో పులి వెతుకులాట**

**కనిపిస్తే సమాచారం ఇవ్వాలని అటవీశాఖ అధికారుల విజ్ఞప్తి**



గత ఆరు నెలలుగా ఓ 'పులి' ఏలూరు, పోలవరం, తూర్పుగోదావరి జిల్లాల ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం ఆ పులి ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలంలోని అటవీ ప్రాంతంలో సంచరిస్తోంది. దాని కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అటవీ శాఖ అధికారులు ప్రత్యేక బృందాలతో నిఘా కొనసాగిస్తున్నారు. కాలర్ ఐడీ, ట్రాకర్, శాటిలైట్ సాంకేతికతను వినియోగిస్తూ దాని కదలికలను పర్యవేక్షిస్తున్నారు.ఛత్తీస్‌గఢ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశం : ఈ పులి తొలుత ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి జనవరిలో ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోకి ప్రవేశించింది. అక్కడి నుంచి బుట్టాయగూడెం, కొయ్యలగూడెం మండలాల అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ స్థానికుల్లో భయాందోళనలు సృష్టించింది. అనంతరం జనవరి 31న తూర్పుగోదావరి జిల్లా అడవుల వైపు వెళ్లింది.బంధించి విశాఖ జూకు తరలింపు : తూర్పుగోదావరి జిల్లాలోని రాయవరం సమీపంలో పులి సంచారం పెరగడంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. పుణె నుంచి ప్రత్యేక నిపుణుల బృందాన్ని రప్పించి పులిని సురక్షితంగా బంధించారు. అనంతరం దానిని విశాఖపట్నం జంతు ప్రదర్శనశాలకు తరలించి కొంతకాలం సంరక్షణలో ఉంచారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం పులి మెడకు ఆధునిక కాలర్ ఐడీ అమర్చి ఫిబ్రవరిలో పోలవరం జిల్లా పరిధిలోని పాపికొండల అభయారణ్యంలో తిరిగి వదిలిపెట్టారు.మళ్లీ గ్రామాల వైపు పయనం : అభయారణ్యంలో విడిచిపెట్టిన తర్వాత కూడా పులి అడవుల్లోనే పరిమితం కాలేదు. ఏప్రిల్ 14న గోదావరి నదిని దాటి కొత్తూరు ముంపు గ్రామంలోకి ప్రవేశించింది. అక్కడ సుమారు వారం రోజుల పాటు సంచరిస్తూ గుంజవరం సమీపంలో ఒక దూడను చంపింది. అనంతరం పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో రెండు రోజుల పాటు తిరిగి ఏప్రిల్ 21న సింగన్నపల్లి వద్ద మళ్లీ గోదావరిని దాటి పోలవరం జిల్లా పరిధిలోని పూడిపల్లి గ్రామానికి చేరుకుంది. అక్కడ దాదాపు నెలరోజులు సంచరించిన తర్వాత తిరిగి ఈ నెల 21న సిరివాక సమీపంలో గోదావరిని దాటి ఏలూరు జిల్లా పరిధిలోకి ప్రవేశించింది. ప్రస్తుతం బుట్టాయగూడెం మండల అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.గ్రామస్తుల్లో ఆందోళన : పులి తరచూ గ్రామాల సమీపానికి రావడం, పశువులపై దాడి చేయడం వల్ల అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు భయంతో జీవిస్తున్నారు. రైతులు, పశువుల కాపరులు అడవుల్లోకి వెళ్లేందుకు వెనుకాడుతున్నారు. అటవీ శాఖ అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.గుర్తింపు కోసం :కాలర్ ఐడీతో నిరంతర నిఘా : పులి కదలికలను ఖచ్చితంగా గుర్తించేందుకు విశాఖ జూలోనే దాని మెడకు సౌరశక్తితో పనిచేసే ఆధునిక కాలర్ ఐడీ అమర్చారు. సూర్యరశ్మి తగిలినప్పుడల్లా ఈ పరికరం స్వయంచాలకంగా ఛార్జ్ అవుతూ పులి ఉన్న ప్రాంతానికి సంబంధించిన సమాచారాన్ని పంపిస్తుంది. రాత్రి మొత్తం ఛార్జింగ్‌లో ఉంచి పగలంతా వినియోగించేలా వీటిని సిద్ధం చేస్తున్నారు. కాలర్ ఐడీ నుంచి వచ్చే సంకేతాల ఆధారంగా ట్రాకర్‌తో పులి ఉన్న ప్రాంతాన్ని మరింత ఖచ్చితంగా గుర్తిస్తున్నారు.శాటిలైట్ ఆధారంగా పర్యవేక్షణ : మంగళగిరిలోని అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో శాటిలైట్ ద్వారా అందే సంకేతాలను ప్రత్యేక యాప్ ద్వారా నిరంతరం పరిశీలిస్తున్నారు. అక్కడి నుంచి వచ్చిన సమాచారాన్ని వెంటనే జిల్లా అటవీ శాఖ అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి పంపిస్తున్నారు. ఆ వివరాల ఆధారంగా ట్రాకర్ సహాయంతో పులి జాడను గుర్తిస్తూ రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయి.ప్రత్యేక బృందాల కృషి : పులి సంచారాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా అటవీ శాఖ అధికారులతో పాటు ప్రత్యేక రెస్క్యూ బృందాలు, బెంగళూరు నుంచి వచ్చిన వన్యప్రాణి నిపుణులు సంయుక్తంగా పనిచేస్తున్నారు. పులి అడవుల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాల్లోకి వస్తే వెంటనే స్పందించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఒంటరిగా అడవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పులి కనిపించిన వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 2002 ఓటర్ లిస్ట్ లో పేరు చెక్ చేసుకోవాలా

**ఫారమ్ నింపడం రావట్లేదా : ఇది మీకోసమే**



రాష్ట్రంలో సాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తున్న అధికారులు - 2002 ఓటర్ల జాబితా ప్రాతిపదికగా ఎస్ఐఆర్‌లో ప్రస్తుత ఓటర్ల పరిశీలనరాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (సర్) ప్రారంభమైన విషయం తెలిసిందే. ఓటర్ లిస్ట్‌ను ఈసీ (ఎన్నికల సంఘం) ఈ ఏడాది చివర్లో విడుదల చేయనున్న ఓటర్ల జాబితాను అత్యంత కచ్చితత్వంతో రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను అమలు చేస్తున్నారు. జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు ఇంటింటికీ బూత్ లెవల్? అధికారులు (బీఎల్‌వోలు) వెళ్తున్నారు. వీరితో పాటు రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు కూడా పరిశీలిస్తూ ఉంటారు. ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలను నింపి అందించాల్సి ఉంటుంది. 2002లో మీకు ఓటు హక్కు ఉంటే అది ఎక్కడుందనే వివరాలను బీఎల్‌వోలు అడుగుతారు. తెలియకపోతే బీఎల్‌వో వద్ద ఉన్న ఓటరు జాబితాలోని పేరు పరిశీలిస్తారు. ఈసీ వెబ్?సైట్?లో 2002 నాటి ఓటరు జాబితాతో వివరాలు మీరు కూడా సులభంగా తెలుసుకోవచ్చు. ఎలా చెక్ చేయాలో తెలుసుకుందాం.ఆదిలాబాద్ 4 జిల్లాలుగా : 2002లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూరు ఉండేవి. ప్రస్తుతం నాలుగు జిల్లాలుగా రూపాంతరం చెందింది. జిల్లాలో హద్దులు మారి నియోజకవర్గాల స్వరూపం మారింది. మంచిర్యాల జిల్లా పరిధిలోని గతంలో లక్షెట్టిపేట, చెన్నూరు నియోజకవర్గాలు ఉండగా, ప్రస్తుతం లక్షెట్టిపేట మంచిర్యాలగా రూపాంతరం చెందింది. పౌరులు తమ ఓటు కార్డుకు సంబంధించిన వివరాలు చూసుకునేలా ఎన్నికల సంఘం(ఈసీ) వెసులుబాటు కల్పించింది.ఈసీఐనెట్‌లో ముందుగా ఎన్నికల సంఘం(ఈసీ) సిటిజన్ సర్వీస్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. ఓటర్లు వెబ్‌సైట్‌ను సందర్శించాలి. సెర్చ్ యువర్ నేమ్ ఇన్ లాస్ట్ సర్ బాక్స్ అనే ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. ఇక్కడ సెర్చ్ బై ఎలక్టోరల్ డీటెయిల్స్ అనే ఆప్షన్?ను ఎంపిక చేసుకోవాలి. రాష్ట్రం తెలంగాణ, జిల్లా ఆదిలాబాద్ అని ఎంచుకుని 2002లో మీ నియోజకవర్గం సెలక్ట్? చేయాలి. ఓటరు పేరు, క్యాప్చాను ఎంటర్? చేసి సెర్చ్ చేస్తే ఈ పేరున్న ఓటర్ల జాబితా వస్తుంది. అందులో మీ పేరు ఎక్కడ ఉందో గుర్తించి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు.ఈ వివరాలు నమోదు చేస్తే చాలు : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ? సర్వేలో భాగంగా మీ పేరు, తండ్రి/భర్త పేరు, బంధుత్వం, వయసు, రాష్ట్రం, జిల్లా నియోజకవర్గం పేర్లు వస్తాయి. పోలింగ్ కేంద్రం నెంబరు పేరు ఉంటుంది. ఇందులో మీ ఓటు ఏ సీరియల్ నెంబరులో కనిపిస్తుందో అదే పార్ట్ సీరియల్ నెంబరు అని అర్థం. బూత్ లెవల్ అధికారులు ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారంలో ఇవి నమోదు చేస్తే సరిపోతుంది.ఫామ్ నింపండిలా : ఓటరు పేరు, అడ్రస్, పార్ట్ నంబరు, శాసనసభ లేదా లోక్‌సభ నియోజకవర్గ వివరాలు, సీరియల్ నంబరు, ఎపిక్ నంబరు ఓటరు పాత ఫొటో, క్యూఆర్ కోడ్ ముందే ముద్రించి ఉంటాయి. ఓటరు పాత ఫొటో (ముద్రించి ఉన్న) పక్కన ఓటరు ప్రస్తుతం తాజా ఫొటోను అతికించాల్సి ఉంటుంది. మొదటి కాలమ్‌లో 2002 ఎస్?ఐఆర్?లో ఓటరు లిస్ట్?లోని ఓటరు వివరాలు అందించాలి. వ్యక్తి పేరు, రాష్ట్రం, ఎపిక్? నంబరు, జిల్లా, శాసనసభ నియోజకవర్గం, సీరియల్? నంబరు, పార్ట్ నంబరును తెలిపాల్సి ఉంటుంది.రెండో కాలమ్‌లో ఓటరుకు మొదటి కాలమ్‌లో ఓటరుతో (గత ఎస్ఐఆర్ జాబితాలో పేరున్న) ఉన్న బంధం గురించి వివరించాలి. తర్వాత కాలమ్?లో ఓటరు డేట్ ఆఫ్ బర్త్, ఆధార్ నంబరు (ఆప్షనల్), మొబైల్ నంబరు, తల్లి పేరు, తల్లి ఎపిక్ నంబరు (తెలిసినట్లయితే), తర్వాత తండ్రి పేరు, తండ్రి ఎపిక్ నంబరు (తెలిస్తే), జీవిత భాగస్వామి పేరు (భార్య లేదా భర్త), భాగస్వామి ఎపిక్ నంబరు (తెలిస్తే) వివరాలను అందించాల్సి ఉంటుంది. ఇదే తరహాలో రెండో ఫారంను కూడా నింపాలి. వీటిలో ఒకటి రసీదును మన వద్దే ఉంచుకోవాలి. మరొకటి బీఎల్‌వో అధికారికి అందజేయాలి.

# ఎల్బీ నగర్ ఆసుపత్రిలో అర్ధరాత్రి మహిళ హల్ చల్

**డాక్టర్లపై దాడి.**

**కడుపునొప్పి అంటూ ఆసుపత్రికి వచ్చిన మహిళ**

**వైద్య పరీక్షలు చేసిన ఆసుపత్రి సిబ్బంది**

**ఎలాంటి సమస్య లేదని చెప్పడంతో డాక్టర్లపై దాడి**

**హాస్పిటల్ సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**

**మరో ఆసుపత్రికి కారులో వెళ్లిపోయిన మహిళ**



హైదరాబాద్ నగరంలోని ఎల్బీ నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అర్ధరాత్రి సమయంలో ఓ మహిళ హల్ చల్ చేసింది. డాక్టర్లపై దాడికి పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. లలిత కరీర అనే మహిళ కడుపునొప్పిగా ఉందంటూ నిన్న అర్ధరాత్రి ఎల్బీ నగర్‌లోని శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్ అత్యవసర విభాగానికి వచ్చింది. వైద్యులు ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి, పలు పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆమెకు ఎలాంటి అనారోగ్య సమస్య లేదని నిర్ధారించి, ఆ విషయాన్ని ఆమెకు తెలియజేశారు.దీంతో లలిత కరీర ఒక్కసారిగా డాక్టర్లపై తీవ్ర ఆగ్రహానికి గురైంది. వారిని దూషిస్తూ దాడికి పాల్పడింది. అనంతరం తన కారును స్వయంగా నడుపుకుంటూ వనస్థలిపురంలోని సహారా హాస్పిటల్‌కు వెళ్లిపోయింది. ఈ ఘటనపై ఆసుపత్రి సిబ్బంది ఎల్బీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఆమె వైద్య సిబ్బందిపై ఎందుకు ఇంత తీవ్రంగా ప్రవర్తించిందనే కోణంలో విచారణ జరుపుతున్నారు.


# హనుమకొండలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇంట్లోకి దూసుకెళ్లిన కారు, ఒకరి మృతి**

**కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామ సమీపంలో ఘటన**

**ముగ్గురికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**




హనుమకొండ జిల్లాలో ఈ రోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామం సమీపంలో వేగంగా వెళు_న్న ఒక కారు అదుపుతప్పి తొలుత డివైడర్‌ను ఢీకొట్టి, అనంతరం రోడ్డు పక్కనే ఉన్న ఒక ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడిని కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌కు చెందిన కళ్లెం శ్రీనివాస్‌గా గుర్తించారు. ఉప్పల్ గ్రామంలో తన స్నేహితుడిని దింపి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుర్ఘటనతో ఉప్పల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## భారతీయ పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!











ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్త ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.


భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హోటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హోటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!



గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూ౦×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?


ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి? 



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

## కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య




# పర్సనల్ లోన్ కోసం చూస్తున్నారా

**"మొబైల్? యాప్" ద్వారా తీసుకుంటే ఎన్ని లాభాలో!**

**టెక్నాలజీ కారణంగా బ్యాంకుకు వెళ్లే అవసరం లేకుండా వ్యక్తిగత రుణాలు**

**ఫోన్ ద్వారా లోన్లు తీసుకుంటే ఎన్నో లాభాలు!**


ఎటువంటి రుణాలు కావాలన్నా ఒకప్పుడు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిందే. కానీ ప్రస్తుతం ట్రెండ్? మారింది. టెక్నాలజీ పెరుగుతుండటంతో మొబైల్ ఫోన్ నుంచే పనులు పూర్తవుతున్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న కొద్దిసమయంలో ఈజీగా ఆమోదం లభిస్తుంది. ఈ పరిణామం ప్రజలు నిధులను పొందే విధానాన్ని పూర్తిగా మార్చివేసిందని చెప్పుకోవచ్చు. ఇక రుణ యాప్‌లు ఆధునిక జీవనశైలికి అనుగుణంగా అనేక ప్రయోజనాలను అందిస్తున్నాయి. అనుకోని ఖర్చులతో ఇబ్బంది పడుతున్నా లేదా వస్తువుల కొనుగోలుకు ప్లాన్ చేస్తున్నా ప్రస్తుతం మొబైల్ ఫోను ద్వారా వ్యక్తిగత రుణం పొందడం చాలా సులభం. ఈ క్రమంలోనే మొబైల్ యాప్‌తో రుణం తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.సౌకర్యం: సంప్రదాయ పద్ధతుల్లో లోన్ పొందాలంటే బ్యాంక్ టైమింగ్స్‌ను ఫాలో కావాలి. కానీ మొబైల్ రుణ యాప్‌లు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులోనే ఉంటాయంటున్నారు ఆర్థిక నిపుణులు. అనుకూలమైనప్పుడు అంటే అర్ధరాత్రి లేదా వర్క్? సమయంలో అయినా రుణం కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని చెబుతున్నారు. లోన్ యాప్స్ ద్వారా ప్రక్రియను ఫోన్ లేదా ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ఏ ప్రదేశం నుంచైనా పూర్తి చేయవచ్చని సలహా ఇస్తున్నారు. మొబైల్ టెక్నాలజీ భౌగోళిక అడ్డంకులను అధిగమిస్తుందని.. దీనివల్ల మారుమూల ప్రాంతాల ప్రజలు ఫిజికల్?గా బ్యాంకును సందర్శించాల్సిన అవసరం లేకుండా రుణాల కోసం మొబైల్? నుంచే ఈజీగా దరఖాస్తు చేసుకోవచ్చని చెబుతున్నారు.రుణ ఆమోదం: మొబైల్ లోన్ యాప్‌లను యూజర్-ఫ్రెండ్లీగా ఉండేలా రూపొందించారని చెబుతున్నారు. అంటే వీటి సహజమైన ఇంటర్‌ఫేస్‌లు లోన్?కు అప్లై చేసే ప్రక్రియలో దశలవారీగా గైడ్ చేస్తాయని.. ఇది రుణం కోసం దరఖాస్తు చేయడంలో ఉండే శ్రమను, సమయాన్ని తగ్గిస్తాయంటున్నారు. రుణం అవసరమైనప్పుడు సమయం చాలా కీలకమని.. అయితే నిధులను త్వరగా పొందేందుకు మొబైల్ అప్లికేషన్‌లు అద్భుతంగా పని చేస్తాయంటున్నారు. అనేక మొబైల్ లోన్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రాథమిక సమాచారం, ప్రాథమిక తనిఖీల ఆధారంగా ప్రీ-అప్రూవల్ ఇన్‌స్టంట్ లోన్ ఆఫర్లను అందిస్తాయని.. ఇది నిమిషాల్లోనే అర్హత, రుణ మొత్తం గురించి మంచి అవగాహనను ఇస్తుందంటున్నారు. ఇంకా, యాప్‌లు రుణగ్రహీత అర్హతను




అంచనా వేయడానికి, నిధులను నేరుగా వారి బ్యాంకు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడానికి అధునాతన అల్గారిథమ్‌లు, సాంకేతికతను ఉపయోగిస్తున్నాయని వివరిస్తున్నారు.ప్రాసెసింగ్: బ్యాంకులతో పోలిస్తే మొబైల్ లోన్ దరఖాస్తులు డిజిటల్ రూపంలో ఉండడం వల్ల ప్రాసెసింగ్‌కు పట్టే సమయం గణనీయంగా తగ్గిపోతుందని చెబుతున్నారు. అప్లికేషన్‌ను సబ్మిట్ చేసిన తర్వాత ఆమోదం, పంపిణీ ప్రక్రియ కొన్ని గంటల్లోనే పూర్తవుతుందని.. ఫలితంగా నిధులను ఫాస్ట్ గా పొందే వీలుంటుందంటున్నారు. ఇక మొబైల్ ద్వారా అప్లై చేసే పర్సనల్? లోన్ అప్లికేషన్స్ కు చాలా తక్కువ పత్రాలు అవసరమవుతాయని.. వీటిని ఫోన్ నుంచే నేరుగా అప్‌లోడ్ చేయవచ్చంటున్నారు. ఫిజికల్ గా ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా డిజిటల్ వ్యక్తిగత రుణాన్ని అందించే అనేక బ్యాంకులు/ఎన్‌బీఎఫ్‌సీలు ఇప్పుడు చాలానే ఉన్నాయంటున్నారు.ఈఎంఐ రిమైండర్లు: లోన్ తీసుకున్నాక ఈఎంఐల గురించి ఆలోచించాల్సిన పనిలేదంటున్నారు. ఎందుకంటే మొబైల్ లోన్ యాప్‌ల నుంచి వచ్చే ఆటోమేటెడ్ నోటిఫికేషన్లు, రిమైండర్లు ఈఎంఐ చెల్లింపుల గడువును దాటకుండా అలర్ట్ చేస్తాయని.. తద్వారా మంచి క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడానికి, లేట్ ఫీజులను నివారించడానికి ఈ యాప్‌లు పరోక్షంగా సహాయపడతాయంటున్నారు.తక్కువ ఖర్చులు: ఆన్‌లైన్ లోన్ యాప్స్ తరచుగా తక్కువ వడ్డీ రేట్లు, ప్రత్యేక ఆఫర్లను అందిస్తాయని చెబుతున్నారు. ఎందుకంటే సంప్రదాయ బ్యాంకులతో పోలిస్తే డిజిటల్ రుణ సంస్థలకు నిర్వహణ ఖర్చులు తక్కువని.. దీంతో రుణ సంస్థలు ఇలా ఆదా అయిన మొత్తాలను తక్కువ వడ్డీ రేట్లు లేదా ఫీజుల రూపంలో రుణగ్రహీతలకు బదిలీ చేస్తాయంటున్నారు. ఇంకా, చాలా మొబైల్ లోన్ యాప్‌లు తమ వినియోగదారుల కోసం ప్రత్యేక ప్రమోషన్లు లేదా డిస్కౌంట్లను అందిస్తాయని చెబుతున్నారు. ఉదాహరణకు, మొదటిసారి రుణం తీసుకునేవారికి వడ్డీ రేట్లు తగ్గించడం లేదా సకాలంలో ఈఎంఐలు చెల్లించినప్పుడు క్యాష్‌బ్యాక్ ఆఫర్లు వంటివి ఉండొచ్చుట.భద్రత: రుణ యాప్‌లతో ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీలు జరిపేటప్పుడు, భద్రత అత్యంత ముఖ్యమైందంటున్నారు. వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడానికి ప్రముఖ మొబైల్ లోన్ అప్లికేషన్లు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటాయని.. మొబైల్ లోన్ యాప్‌లు మీ డేటా సురక్షితంగా ఉందని నిర్ధారించడానికి అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీలను ఉపయోగిస్తాయంటున్నారు. తద్వారా అనధికారిక యాక్సెస్ నుంచి రక్షిస్తాయని సూచిస్తున్నారు. ఇక అనేక యాప్‌లు బయోమెట్రిక్ లేదా ముఖ గుర్తింపు వంటి ప్రామాణీకరణ ఫీచర్లను అందిస్తాయని.. ఇవి రుణ దరఖాస్తు ప్రక్రియకు అదనపు భద్రతను చేకూరుస్తాయంటున్నారు. అయితే మొబైల్ ద్వారా పర్సనల్ లోన్ కావాలనుకుంటే సరైన రుణ సంస్థలను ఎంచుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# అదానీకి బిగ్ షాక్- లంచం కేసు కొట్టివేతకు అమెరికా ఫెడరల్ కోర్టు నిరాకరణ

**అమెరికాలో లంచం కేసులో భారత బిలియనీర్ అదానీకి షాక్- ఎందుకు కొట్టివేయాలో సరైన కారణాలు ఇవ్వాలన్న కోర్టు- సరైన ఆధారాలు, కారణాలతో కూడిన నివేదిక సమర్పించాలని ఆదేశాలు**




భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో నమోదైన హైప్రొఫైల్ లంచం ఆరోపణల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనతో పాటు ఇతర నిందితులపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలన్న అభ్యర్థనను అమెరికా ఫెడరల్ కోర్ట్? నిరాకరించింది. ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో తెలుపుతూ మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాలని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్-డీఓజేను న్యాయస్థానం ఆదేశించింది. అదానీపై ఉన్న అభియోగాలను ఉపసంహరించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా న్యాయ శాఖ ప్రకటించిన నెలరోజులకే ఈ ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.అమెరికాలోని బ్రూక్లిన్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి నికోలస్ గరౌఫిస్ సమక్ష్యంలో ఈ కేసు విచారణ కొనసాగుతోంది. కేసును కొట్టివేయాలని కోరుతూ డీఓజే దాఖలు చేసిన పిటిషన్‌లో సరైన కారణాలు, చట్టపరమైన విశ్లేషణ లేకపోవడంపై జడ్జి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ తరఫున సమర్పించిన సంక్షిప్త వివరణ ఆధారంగా కేసును కొట్టివేయాలా, వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కేసు ఉపసంహరణకు గల కారణాలను పూర్తి వివరాలతో జూలై 13లోగా సమర్పించాలని ప్రాసిక్యూటర్లను ఆదేశించారు.2024లో నమోదైన కేసుఇదిలా ఉండగా, ఈ కేసును తక్షణమే కొట్టివేయాలని అదానీ తరఫు న్యాయవాదులు ఈ వారం కోర్టును ఆశ్రయించారు. అయితే 2024లో అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో దాఖలైన ఈ కేసులో, అదానీ గ్రూప్ అనుబంధ సంస్థ ఒక సౌర విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతులు పొందడం కోసం, భారత ప్రభుత్వ అధికారులకు లంచాలు చెల్లించడానికి అంగీకరించారని ఆరోపణలు ఉన్నాయి. కంపెనీ అవినీతి నిరోధక పద్ధతులను వాస్తవంగా ఉన్నదానికంటే మరింత అనుకూలంగా చిత్రీకరించి, అదానీ అమెరికా పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టించారని కూడా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.అదానీ గ్రూప్ మాత్రం ఈ ఆరోపణలను మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. తమపై నమోదైన కేసుకు చట్టపరమైన ఆధారం లేదని, ఆరోపించిన చర్యలు అమెరికా చట్టాల పరిధిలోకి రావని అదానీ తరఫు న్యాయవాది రాబర్ట్ గిఫ్రా వాదించారు. భారతదేశంలో జరిగినట్లు ఆరోపిస్తున్న లంచం వ్యవహారాన్ని అమెరికా ప్రాసిక్యూషన్ నిరూపించలేదని పేర్కొన్నారు. ఈ మేరకు దాదాపు 500 పేజీల వివరణాత్మక సమాచారాన్ని డీఓజే అధికారులకు అందజేసినట్లు కోర్టుకు తెలిపారు.డీఓజే కూడా కేసు కొనసాగించేందుకు ప్రభుత్వ వనరులను మరింత వినియోగించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. "ప్రాసిక్యూటోరియల్ డిస్క్రిషన్" మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గతంలో కోర్టుకు తెలిపింది. అయితే ఆ వివరణ సరిపోదని స్పష్టం చేసిన జడ్జి, మరింత సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. కేసును తొలుత నమోదు చేసిన ప్రాసిక్యూటర్లు ఈ కొట్టివేత పిటిషన్‌పై సంతకం చేయకపోవడం కూడా చర్చనీయాంశమైంది.ఇదిలా ఉండగా, అదానీకి సంబంధించిన మరో రెండు న్యాయపరమైన వ్యవహారాల్లో కూడా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ)తో ప్రతిపాదిత సివిల్ సెటిల్‌మెంట్‌కు గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ అంగీకరించారు. ఈ ప్రతిపాదన ప్రకారం గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్లు చెల్లించనున్నారు. అయితే ఈ సెటిల్‌మెంట్ అమల్లోకి రావాలంటే సంబంధిత అమెరికా కోర్టు ఆమోదం అవసరం.మరోవైపు, ఇరాన్ నుంచి దిగుమతి అయిన ద్రవీకృత పెట్రోలియం వాయువు (ఎల్‌పీజీ)కు సంబంధించి అమెరికా విధించిన ఆంక్షలను ఉల్లంఘించారన్న ఆరోపణల కేసులో అదానీ ఎంటర్‌ప్రైజెస్ రాజీ మార్గాన్ని ఎంచుకుంది. ఈ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు అమెరికా ట్రెజరీ విభాగానికి 275 మిలియన్ డాలర్లు చెల్లించేందుకు కంపెనీ అంగీకరించింది.

# భయపెడుతున్న "బాస్ స్కామ్" - అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్రం హెచ్చరికలు!

**కొత్త స్కామ్‌కు తెరలేపిన సైబర్ నేరగాళ్లు - ఈ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలంటున్న కేంద్రం!**

ఇటీవలి కాలంలో స్కామర్లు రోజురోజుకి కొత్త పన్నాగాలతో జనాలను బురిడీ కొట్టిస్తున్నారు. కంటికి కనిపించకుండానే అమాయక ప్రజల నుంచి డబ్బుల్ని దోచేస్తున్నారు. చిన్నా పెద్దా అనే తేడాలేకుండా అంతా సైబర్ స్కామ్స్ బాధితులుగా మారిపోతున్నారు. అయితే, ఇప్పుడు కేటుగాళ్ల తమ పంథా మార్చారు. కంపెనీలే లక్ష్యంగా "బాస్ స్కామ్" పేరిట కొత్తరకం మోసాలకు తెరలేపారు. బాస్ పేరిట మెసేజ్?లు పంపిస్తూ పెద్ద మొత్తంలో దోచుకుంటున్నారు. దీంతో పెద్ద పెద్ద సంస్థలూ వీటి నుంచి ఎలా తప్పించుకోవాలనే ఆలోచనలో పడ్డాయి. ఈ క్రమంలోనే ఈ తరహా మోసాల పట్ల వ్యక్తులు, కంపెనీలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వానికి చెందిన "సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ '. ఇంతకీ, బాస్ స్కామ్ అంటే ఏమిటి దీని ద్వారా ఎలా మోసగిస్తున్నారు? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే దీని బారినపడకుండా ఉండొచ్చు వంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.బాస్ స్కామ్ అంటే ఏమిటంటేసైబర్ కేటుగాళ్లు ఒక కంపెనీలోని సీఈవో లేదా ఇతర ఉన్నతోద్యోగుల పేర్లను వాడుకుని ఆ సంస్థలోనే పనిచేసే ఉద్యోగులను మోసం చేస్తుంటారు. ఆ విధానాన్నే "బాస్ స్కామ్" అంటారని చెబుతున్నారు నిపుణులు. దీని ముఖ్య ఉద్దేశం వచ్చేసి కింది స్థాయి ఉద్యోగుల నుంచి డబ్బులు బదిలీ చేయించుకోవడం లేదా సీక్రెట్ ఇన్ఫర్మేషన్?ను దొంగిలించడం. ఎందుకంటే పై స్థాయి అధికారుల ఆదేశాలను నార్మల్‌గా ఉద్యోగులు తూ.చ. తప్పకుండా ఫాలో అవుతుంటారు. దీన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ఈ కొత్త తరహా మోసానికి పాల్పడుతున్నారు.ఈ స్కామ్ ఎలా చేస్తారుసైబర్ నేరగాళ్లు ముందుగా కంపెనీ సీఈవోలు, ఉన్నతాధికారులను దోచుకునే ప్రయత్నం చేస్తారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి గవర్నమెంట్ కంట్రోల్ కంపెనీల పేరుతో సంస్థల సీఈవోలకు వాట్సాప్ లేదా ఇ-మెయిల్ ద్వారా మెసేజ్?లు పంపిస్తారు. నిబంధనల ఉల్లంఘనుకు పాల్పడ్డారంటూ ఒక జిప్ ఫైల్‌ను పంపిస్తారు. సీఈవో ఆ ఫైల్ ఓపెన్ చేయగానే మాల్?వేర్ సిస్టమ్?లోకి ప్రవేశిస్తుందంటున్నారు నిపుణులు.



చాలా కేసుల్లో సీఈవోలు ఆయా మెసేజ్‌లను తమ ఫైనాన్స్ ఆఫీసర్లు సెండ్ చేసినట్లు పేర్కొంది సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ స్కామర్లు ఆ మాల్?వేర్ ద్వారా వాట్సప్ వెబ్ సెషన్లను హ్యాక్ చేసి, వారి అఫీషియల్ కమ్యూనికేషన్లను తమ అధీనంలోకి తీసుకుంటారు. అనంతరం ఆ నంబర్ నుంచి ఫైనాన్స్ టీమ్‌కు సందేశాలు పంపి, ఎమర్జెన్సీగా మనీ ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆదేశిస్తారు. అందుకే, అనవసరం నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.ఈ జాగ్రత్తలు తప్పనిసరి!బాస్ స్కామ్ బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తులు, కంపెనీలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. అవేంటంటే,ఇ-మెయిల్ లేదా వాట్సప్ ద్వారా మనీ సెండ్ చేయాలని లేదా అకౌంట్ డీటెయిల్స్ ఛేంజ్ చేయాలని పై ఆఫీసర్స్ నుంచి ఆదేశాలను వస్తే వారికి వెంటనే డైరెక్ట్‌గా ఫోన్ చేసి లేదా స్వయంగా కలిసి కనుక్కోవాలి.మీ తెలియని సోర్సెస్ నుంచి వచ్చే ఫైల్స్ లేదా అటాచ్‌మెంట్లను డౌన్‌లోడ్ చేయకపోవడం మంచిదంటున్నారు నిపుణులు.ఎప్పుడు కూడా ఆర్‌బీఐ వంటి సంస్థలు వాట్సప్ వంటి మార్గాల ద్వారా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు పంపించబోవని గమనించాలి.మీ ప్రమేయం లేకుండా వాట్సాం?లో ఏవైనా ఇతర డివైజెస్ కనెక్ట్ అయి ఉన్నాయేమో ఎప్పటిప్పుడు చెక్ చేస్తూ ఉండాలి. కంప్యూటర్లలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసిన యాంటీ-మాల్‌వేర్ టూల్స్?నే యూజ్ చేయాలి.అలాగే, విండోస్ సిస్టమ్స్‌లో అనధికారిక ఫైల్స్‌ను బ్లాక్ చేసేలా సెట్టింగ్స్ మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# స్థిరంగా బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఇలా!

**భారత మార్కెట్లో స్థిరంగా బంగారం, వెండి ధరలు**

**హైదరాబాద్‌లో రూ.1,43,950 వద్ద 24 క్యారెట్ల బంగారం**

**రూ.1,31,950 వద్ద కొనసాగుతున్న 22 క్యారెట్ల పసిడి**

**కిలో వెండి ధర రూ.2,45,000 వద్ద నిలకడ**

భారతీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఆదివారం స్థిరంగా కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న హెచ్చుతగ్గుల అనంతరం, ఈరోజు (జూన్ 28న) పసిడి ధరల్లో ఎటువంటి మార్పు నమోదు కాలేదు. ప్రధాన నగరాలైన



హైదరాబాద్, విజయవాడల్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,43,950 వద్ద నిలకడగా ఉంది. అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,31,950గా నమోదైంది. కిలో వెండి ధర సైతం ఎటువంటి మార్పు లేకుండా రూ. 2,45,000 వద్దే కొనసాగుతోంది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ముఖ్య నగరాలైన వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు, తిరుపతిలలో కూడా హైదరాబాద్, విజయవాడల్లోని ధరలే అమలవుతున్నాయి. అయితే, దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, కొనుగోలు చేసే సమయంలో అప్పటి లైవ్ రేట్లను సరిచూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నాణ్యత, మేకింగ్ ఛార్జీలు, స్థానిక పన్నుల ప్రాతిపదికన తుది ధరల్లో మార్పులు ఉండే అవకాశం ఉంటుంది.

# పాత రూ.10, 20, 50, 100 నోట్లు చెల్లవా

**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర క్లారిటీ!**

**వైరల్ వార్తను ఖండించిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర**

**పాత నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీయేనని స్పష్టీకరణ**

**నోట్ల రద్దుపై ఆర్‌బీఐ ఎలాంటి ఆదేశాలు లేవన్న బ్యాంకు**

**అధికారిక సమాచారాన్నే నమ్మాలని సూచన**



2005కు ముందు ముద్రించిన మహాత్మా గాంధీ సిరీస్‌కు చెందిన రూ.10, రూ.20, రూ.50, రూ.100 నోట్లు జూన్ 30 తర్వాత చెల్లవంటూ ప్రచారం జరుగుతోంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వాటిని స్వీకరించదంటూ సోషల్ మీడియాలో ఓ మెసేజ్ వైరలవుతోంది. దీంతో పాత నోట్లు ఉన్నవారిలో ఆందోళన నెలకొంది.ఈ ప్రచారంపై బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధికారికంగా స్పందించింది. తమ పేరుతో ప్రచారంలో ఉన్న సమాచారం పూర్తిగా అవాస్తవమని, అలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో వివరణ ఇచ్చింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కూడా 2005కు ముందు ముద్రించిన మహాత్మా గాంధీ సిరీస్ నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీయేనని గతంలోనే స్పష్టం చేసింది. 2015లో వాటి చలామణి తగ్గిందని, అవసరమైతే వాటిని కొత్త నోట్లతో మార్చుకోవచ్చని సూచించింది. కానీ ఆ నోట్లను రద్దు చేస్తున్నట్లు ఎప్పుడూ ప్రకటించలేదు.కొత్త నోట్లలో అధునాతన భద్రతా ఫీచర్లు ఉండటంతో నకిలీ నోట్లను అరికట్టడం సులభమవుతుందని మాత్రమే ఆర్‌బీఐ పేర్కొంది. పాత నోట్లు చెల్లవన్న ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మరోసారి స్పష్టం చేసింది.ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని సూచించింది. అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని తెలిపింది.

# కొత్త రంగుల్లో టీవీఎస్ ఎన్‌టార్క్ 125.. పండగ సీజన్‌లకు సిద్ధం

**వినాయక చవితి, దసరా సీజన్‌లకు ముందు టీవీఎస్ ఎన్‌టార్క్ 125 లైనప్ రిఫ్రెష్**

**రేస్ ఎడిషన్‌లో మూడు, డిస్క్ వేరియంట్‌లో రెండు కొత్త రంగుల జోడింపు**

**అన్ని వేరియంట్లలోనూ బ్లూటూత్ కనెక్టివిటీ ఫీచర్ ఇక స్టాండర్డ్**

**ఇంజన్‌లో ఎలాంటి మార్పులు లేవు, కాస్మెటిక్ అప్‌డేట్స్ మాత్రమే**

**కొత్త వేరియంట్ల ప్రారంభ ధరలను ప్రకటించిన టీవీఎస్**







ప్రముఖ టూవీలర్ల తయారీ సంస్థ టీవీఎస్ మోటార్, రాబోయే వినాయక చవితి, దసరా పండగ సీజన్‌లను దృష్టిలో ఉంచుకుని తన పాపులర్ స్కూటర్ ఎన్‌టార్క్ 125 లైనప్‌ను రిఫ్రెష్ చేసింది. డిస్క్, రేస్ ఎడిషన్ వేరియంట్లలో సరికొత్త రంగులు, ఆకర్షణీయమైన గ్రాఫిక్స్‌తో మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ అప్‌డేట్ ద్వారా యువతను మరింతగా ఆకట్టుకోవాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.కొత్త మార్పుల ప్రకారం, ఎన్‌టార్క్ 125 రేస్ ఎడిషన్ ఇప్పుడు డ్రిఫ్ట్ బ్లూ, ఇన్ఫెర్నో రెడ్, రష్ గ్రీన్ అనే మూడు కొత్త రంగులలో లభించనుంది. ఈ రంగులకు మ్యాచింగ్‌గా అలాయ్ వీల్స్‌ను కూడా అందిస్తుండటం విశేషం. ఇక డిస్క్ బ్రేక్ వేరియంట్‌లో మిడ్‌నైట్ బ్లాక్, స్పిటి వైట్ అనే కొత్త రంగులను జోడించారు. ఇప్పటికే ఉన్న నార్డో గ్రే రంగులో గ్రాఫిక్స్‌ను అప్‌డేట్ చేశారు.ఈసారి అన్ని ఎన్‌టార్క్ 125 వేరియంట్లలోనూ స్మార్ట్‌ఎక్స్‌కనెక్ట్ బ్లూటూత్ కనెక్టివిటీ, పూర్తి డిజిటల్ ఆర్‌ఎల్‌సీడీ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్‌ను స్టాండర్డ్‌గా అందిస్తున్నట్లు టీవీఎస్ ప్రకటించింది. అయితే, ఇంజన్ పరంగా ఎలాంటి మార్పులు చేయలేదు. పాత మోడల్‌లో ఉన్న ఇంజన్, పనితీరు యథాతథంగా కొనసాగుతాయి.ఢిల్లీ ఎక్స్‌షోరూం ప్రకారం, డిస్క్ వేరియంట్ ధర రూ. 82,500గా, రేస్ ఎడిషన్ ధర రూ. 87,950గా నిర్ణయించారు. ఈ రిఫ్రెష్ చేసిన మోడళ్లు ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న టీవీఎస్ డీలర్‌షిప్‌లలో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి.

# అదిరిపోయే అప్‌గ్రేడ్ తో హీరో ప్యాషన్ ప్లస్ బైక్

**హీరో ప్యాషన్ ప్లస్ డిస్క్ బ్రేక్ వేరియంట్ విడుదల**

**ఢిల్లీలో రూ. 84,128గా నిర్ణయించిన ఎక్స్-షోరూమ్ ధర**

**ఫ్రంట్ డిస్క్ బ్రేక్, డిజిటల్ క్లస్టర్, బ్లూటూత్ వంటి కొత్త ఫీచర్లు**

**లీటర్‌కు 71 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడి**

**నాలుగు డ్యూయల్-టోన్ రంగుల్లో లభ్యం**



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్, దేశీయ మార్కెట్లో తన ప్రాచుర్యం పొందిన ఎంట్రీ-లెవల్ కమ్యూటర్ మోటార్‌సైకిల్ ప్యాషన్ ప్లస్‌లో సరికొత్త వేరియంట్‌ను విడుదల చేసింది. 'ప్యాషన్ ప్లస్ డిస్క్' పేరుతో వచ్చిన ఈ కొత్త మోడల్‌ను భద్రత, ఆధునిక ఫీచర్లను కోరుకునే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని తీసుకొచ్చారు. దీని ఎక్స్-షోరూమ్ ధరను (ఢిల్లీ) రూ. 84,128గా కంపెనీ నిర్ణయించింది.రంగులు మరియు డిజైన్‌కొత్త ప్యాషన్ ప్లస్ డిస్క్ వేరియంట్ నాలుగు ఆకర్షణీయమైన డ్యూయల్-టోన్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. అవి: హెవీ గ్రే, నెక్సస్ బ్లూ, డార్క్ ఇండస్ట్రియల్ గ్రే, మరియు పెరల్ రెడ్. తక్కువ ధర, అధిక మైలేజీతో పాటు మెరుగైన భద్రత, ఆధునిక ఫీచర్లను కోరుకునే రోజువారీ ప్రయాణికులను ఈ కొత్త వేరియంట్ ఆకట్టుకుంటుందని హీరో మోటోకార్ప్ భావిస్తోంది.

